

# సూర్య

గుంటూరు పల్నాడు

www.suryaa.com

ఆదివారం 25 జనవరి 2026 - పేజీలు 12




## ఆంధ్రాలో సినిమా హాళ్ళకు గుండెపోటు

- వేయి సినిమా థియేటర్ల మూసివేత
- వినోదం కనుమరుగవుతున్న సంకేతం

**తెనాలి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఒకప్పుడు రెండువేలకుపైగా ఉన్న సినిమా థియేటర్లులో 1094 మూతబడిపోయాయని మా-ఎపి వ్యవస్థాపకులు, సినీదర్శకుడు దిలీప్ రాజా ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మా-ఎపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో వినోదం కనుమరుగయ్యే ప్రమాదం పొంచివుందన్నారు. విద్యుత్ చార్జీలు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్న సినిమా హాళ్లు ఆంధ్రాలో షాపింగ్ మాల్స్ గానూ కళ్యాణమండపాలుగా మారుతున్నాయన్నారు.

మిగతా 2 లో..

## మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం

- 10 ఎకరాల స్థలం కేటాయింపునకు కృషి
- అనతి కాలంలోనే రోగులకు సేవలు పెరగటం ముదవాహం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్
- ఘనంగా 8వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం



**మంగళగిరి, మేజర్ న్యూస్:** ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చెందుతున్న అమరావతిలో మంగళగిరి ఎయిమ్స్ ఓ మణిహారంగా ఉండబోతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. 190 ఎకరాల్లో ఇంకా కేటాయించాల్సి ఉన్న మరో 10 ఎకరాలను ప్రభుత్వం త్వరగా కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనివల్ల ట్రామాకేర్ కూడా అందుబాటులోనికి వస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎయిమ్స్ కు మంచినీటి సదుపాయాన్ని సైతం కల్పించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర కృషితో అమరావతి అద్భుత రాజధానిగా

2 లో

## అంతరిక్షం అపారమైనది అవకాశాలూ అపారమే



- హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్
- విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ముగిసిన ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్ 2026
- విజ్ఞాన్స్ వర్సిటీ, ఏఐఎంఎస్‌సీఎస్ ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పంద

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** అంతరిక్షం ఎంత విస్తారమో, అందులో ఉన్న అవకాశాలూ అంతే విస్తారమని హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ (అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్) డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్ పేర్కొన్నారు. "అవకాశాలు ఎక్కువగా ఉన్న చోట ప్రమాదాలు కూడా ఎక్కువే. కానీ అలాంటి రంగాల్లోనే భవిష్యత్ దాగి ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతరిక్ష సాంకేతిక రంగంలో గ్లోబల్ హబ్‌గా ఎదగడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీ, అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ స్పేస్‌టెక్ అకాడమీ, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సంయుక్త

2 లో

## ఫ్యామిలీ కోర్టు పీపీగా వెలిదండి చిన కోటేశ్వరరావు



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో అదనపు జిల్లా న్యాయస్థానాల్లో పబ్లిక్ ప్రాసిక్యూటర్ల ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. కుటుంబ న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వెలిదండి చిన కోటేశ్వరరావు ను నియమించింది. ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగు తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన వెలిదండి చిన కోటేశ్వరరావుని పోక్సో కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీగల దుర్గా ప్రసాద్ సన్మానించారు.



## 29న కిట్స్‌లో మెగా జాబ్ మేళా

ఎమ్మెల్యే బూర్ల

**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** స్థానిక కేకేఆర్ అండ్ కె ఎస్ ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో (కిట్స్) ఈ నెల 29న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో నిరుద్యోగుల కోసం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు

2 లో

## రాజకీయ విభేదాల వల్లే సాల్మన్ హత్య

- సాల్మన హత్యను ఎమ్మార్పీఎస్ పూర్తిగా ఖండిస్తుంది
- శాంతిని నెలకొల్పే దిశగా పోలీసులు వ్యవహరించాలి
- ఫ్యాక్షనిజం రాయలసీమలో తగ్గింది గురజాల పెరిగింది
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో రాజకీయ విభేదాల వల్ల సాల్మన్ హత్యను పూర్తిగా ఎమ్మార్పీఎస్ ఖండిస్తుందని, ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఇటీవల రాజకీయ విభేదాల వల్ల హత్యకు గురైన మందా సాల్మన్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు.

2 లో

# రాజకీయ విభేదాల వల్లే సాల్మన్ హత్య

మొదటి పేజీ తరువాయి



ముందుగా సాల్మన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మంద కృష్ణ మాదిగ మాటామంతి నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ బాధాకరమైన సంఘటన ను విపక్షపాతంగా ఎంఆర్పిఎస్ వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. సాల్మన హత్యను ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. అదే సమయంలో ఈ గ్రామంలో గాని ప్రధానంగా గురజాల నియోజకవర్గం లో ఎలాంటి హత్యలు ఎక్కడ జరుగకూడదని, రెండు దళిత కులాల మధ్య జరిగిన హత్యగా చూడండి అని ఆయన అన్నారు. రాజకీయ విభేద వల్ల మాత్రమే కక్షపూర్వకంగా సాల్మన్ హత్య జరిగిందని ఆయన అన్నారు. రెండు దశాబ్దాల తర్వాత మొదటి హత్యగా పిన్నెల్లి రాజకీయ భేదాలు కారణంగా దాడులు ,ప్రతి దాడులు మధ్య హెచ్ జరిగిందని ఆయన అన్నారు. రెండు ప్రధాన పార్టీల వద్ద పిన్నెల్లి ఎన్నికల సమయంలో బాంబుల సంస్కృతి ఉందని, రాజకీయ పార్టీలు నమ్ముకున్న పార్టీలలో క్రింది వర్గాలకు మాత్రమే హత్యలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పోలీసులు అధికారం ఉన్న పార్టీకి మాటలు వినకుండా రాజకీయ నేతలు శాసిస్తే ప్రజల రక్షణ శాంతి పద్ధతులు కాపాడే విషయంలో శాంతి ఆయన అన్నారు. పోలీసులు స్వతంత్ర నిర్ణయాలు తీసుకుంటే గొడవలు తగ్గుతాయని, అధికారం ఎవరికి శాశ్వతం కాదని ఆయన అన్నారు. పల్నాడు జిల్లాలోని గురజాల పక్కనున్న మాచర్ల నియోజకవర్గం లోని టిడిపి అధికారం ఉంటే వైసీపీ వాళ్ళు ఇల్లు వదిలి వెళ్ళిపోయారని ఆయన అన్నారు. రాయలసీమలో ఫ్యాక్షనిజం తగ్గి గురజాలలో పెరిగిందని ఆయన అన్నారు. ఎక్కడ సీఎంగా కొనసాగుతున్న చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇద్దరూ రాయలసీమ వారు, వారి ఇద్దరూ కొట్టుకోవడం లేదు వారు ఇద్దరు చంపుకోవటం లేదు వారిద్దరి మధ్య రాజకీయ విభేదాలు మాత్రమే ఉంటాయి. పేద వర్గాలు బలి అయిపోతున్నారు అని ఆయన అన్నారు. పిన్నెల్లిలో దాడి గుర్తై చంపబడింది దళితుడు,చంపిన వాడు జైలుకుపోయినది దళితుడు, అని ఆయన అన్నారు. ఎమ్మెల్యే ఎరపతినేని గతంలో ఎమ్మెల్యే చేసిన కాసు మహేష్ రెడ్డి ప్రత్యక్షంగా దాడులు చేసుకోరు, జిల్లా ఎస్పీ శాంతి భద్రతలు విఘాతం కలక్కుండా చూడాలని, ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇరు పార్టీలు అన్నదమ్ములు వలె కలిసి ఉండాలని జిల్లా ఎస్పీ కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు గ్రామాల్లో ఘర్షణ పడకుండా ఒకే వేదిక మీద ప్రకటన చేయాలన్నారు. గెలిచేది ఓడేది మేము మేమేనని మా కోసం కత్తులు , రాడ్లతో చంపుకోకూడదని స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డితో శాంతి సమావేశం ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. సాల్మన్ కుటుంబ సభ్యులతో మాట్లాడగా ఆత్మ సాక్షిగా రాజకీయాల కక్షలు వల్లే మా తండ్రిని చంపారని మరొక హత్యలు జరగకూడదని, పిన్నెల్లిలో ఇక ఏ హత్యలు జరగకూడదని, ప్రశాంతంగా ఉండాలని కుటుంబ సభ్యులు తెలిపారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సాల్మన్ కుటుంబాన్ని ఆదుకోవాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మందా సాల్మను కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంఆర్పిఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో సినిమా హాళ్ళకు గుండెపోటు

మొదటి పేజీ తరువాయి

భారత దేశంలో 6877 థియేటర్లుండగా అగ్రస్థానంలో ఆంధ్ర ప్రదేశ్ ఉండని 987 థియేటర్లతో తమిళనాడు రెండో స్థానంలోనూ కర్ణాటక 719 తో మూడో స్థానంలో ఉన్నాయని తెలిపారు. ఒకప్పుడు సినిమాహాళ్ళు ప్రేక్షకులతో కిటకిట లాడాయని ప్రస్తుతం అగ్రహీరోల సినిమాలకు మినహా వెలవెల బోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని అధిగమించ దానికి ప్రభుత్వం ఒక కార్యచరణ పద్ధతికి శ్రీకారం చుట్టాలని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రలో సినీ పరిశ్రమ అభివృద్ధి ఎడీడమావిలా మారిందన్నారు. కేవలం 180 థియేటర్లున్న ఒరిస్సా రాష్ట్రంలో అక్కడ ప్రభుత్వం సినిమాలకు సబ్సిడిగా 2.5 కోట్ల వరకు చెల్లిస్తుంటే ఆంధ్రలో 10 లక్షలు సబ్సిడీ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కాగా ఆంధ్ర ప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 నుండి ఇప్పటి వరకు ఆ పదిలక్షల రూపాయల సబ్సిడీ కూడా ఏఒక్కనిర్మాణ సంస్థకూ చెల్లించలేదని ఆరోపించారు. ఆంధ్ర ప్రదేశ్ సినిమా రెగ్యులేటింగ్ యాక్ట్ 1955 ప్రకారంగా సినిమా థియేటర్లున్నాయాని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వెంటిలేటర్ పై ఉన్న సినీ పరిశ్రమకు ఆక్సిజన్ అందజేయాల్సిందిగా దిలీప్ రాజా ప్రభుత్వానికి మనవి చేశారు. సమావేశంలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే తదితరులు పాల్గొన్నారు .

## 29న కిట్స్‌లో మెగా జాబ్ మేళా

మొదటి పేజీ తరువాయి

ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు. గుంటూరు జిల్లా పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతి,జయువకులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. శనివారం గుంటూరు నగరంలోని ప్రత్తిపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వివరాలు వెల్లడించారు. పదో తరగతి నుంచి డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన విద్యార్థులు ఉద్యోగ మేళాకు హాజరు కావచ్చని సూచించారు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యపై దృష్టి సారించనట్లు చెప్పారు. 30 కి పైగా కంపెనీలు వస్తాయని, వెయ్యికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చిట్స్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు మీకు నచ్చిన కంపెనీల నందు ఉద్యోగం పొందుటకు గాను క్రింది లింకు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను. రిజిస్ట్రేషన్ కోసం https://naipunayam.ap.gov.in/user లింకు ద్వారా సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు. మరిన్ని వివరములు కొరకు బి రవికుమార్ : 63042 92828, ఏ రామకృష్ణారెడ్డి : 77319 82861 ఫోన్ నెంబర్లకు సంప్రదించాల్సిందిగా పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వందనాదేవి, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి దుర్గాబాయి, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారం

మొదటి పేజీ తరువాయి

తయారవుతోందన్నారు. ఎయిమ్స్ 8వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం మంగళగిరిలోని ఎయిమ్స్ ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... మంగళగిరి ఎయిమ్స్ సేవలు అనతి కాలంలోనే రోగుల విశ్వాసం పొందిందని ప్రశంసించారు. దేశంలోని 26 ఎయిమ్స్ ఆస్పత్రులు ఉండగా వాటిలో 19 నిర్వహణలో ఉన్నాయని, మిగిలినవి నిర్మాణాల దశలో ఉన్నాయన్నారు. ప్రధాని మోదీ చొరవవల్ల ఎయిమ్స్ విరివిగా ఏర్పడుతున్నాయన్నారు.

### ప్రభుత్వాసుపత్రుల్లో పెరిగిన ఓపి, ఐపీ, డయాగ్నస్టిక్ సేవలు

ఎయిమ్స్ తో పోల్చితే తక్కువ బడ్జెటుతో రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల ద్వారా రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందుతున్నాయని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఎయిమ్స్ కు ఏడాదికి రూ.500 కోట్లు కేటాయిస్తుండగా రాష్ట్రంలోని బోధనాసుపత్రులకు సగటున రూ. 150 కోట్ల చొప్పున అందుతున్నాయన్నారు. గత 19 నెలలు కూటమి ప్రభుత్వ పాలనలో వైద్య, ఆరోగ్య శాఖలో కీలకమైన, ఆశాజనకమైన మార్పులు చోటుచేసుకున్నా యని తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ రూపొందించిన 30 పాయింట్ల అజెండా అమలు ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల్లో ఓపీ, ఐపీ, ల్యాబ్ టెస్టులు 8% నుంచి 12% వరకు పెరిగాయన్నారు. వైద్యుల అనధికార హాజరు తగ్గిందని, నిర్ణీత సమయానికి పదోన్నతులు ఇస్తున్నామని, ఉచితంగా అన్ని రకాల మందులు ఇస్తున్నామని, డయాగ్నొస్టిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీ డాక్టర్ నళిని పార్థసారధి, గౌరవ అతిథి కంబైన్డ్ కంబాట్ మెడికల్ సర్వీసెస్ ఆఫ్ సీపీఎంఎఫ్ఎస్ డాక్టర్ ఆర్.ఎస్.రాథోర్, మంగళగిరి ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఏ.ఎస్.సింగ్, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షుడు మేజర్ జనరల్ తపన్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

# అంతరిక్షం అపారమైనది అవకాశాలూ అపారమే

మొదటి పేజీ తరువాయి



ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆంధ్రప్రదేశ్ స్పేస్ టెక్ సమ్మిట్2026" శనివారం ఘనంగా ముగిసింది. ఈ ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్ను 'లెవరేజింగ్ స్పేస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్2047' అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్లో అంతరిక్ష సాంకేతిక రంగంలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమఅకాడెమీ కలయికలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ సమ్మిట్ను నిర్వహించారు.

### యువతకు కొత్త దిశ క్వాంటమ్ అమరావతి వ్యాలీ

"క్వాంటమ్ అమరావతి వ్యాలీ" అనే ప్రతిష్ఠాత్మక భావనతో ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటమ్ టెక్నాలజీలో అగ్రగామిగా తీర్చిదిద్దాలన్నదే రాష్ట్ర లక్ష్యమని ఏపీ క్వాంటమ్ మిషన్ డైరెక్టర్, హెడ్ సీవీ శ్రీధర్ అన్నారు. ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్లో ఆయన మాట్లాడుతూ భవిష్యత్ ప్రపంచాన్ని నిర్ణయించబోయే రంగాల్లో క్వాంటమ్ టెక్నాలజీ కీలకమని, ఈ రంగంలో యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.

### సొంత చాట్‌జీపీటీను అభివృద్ధి చేసుకోండి

విద్యార్థులు ఎప్పుడూ కూడా ముందే తయారైన సాధనాలను ఉపయోగించుకూడదని, ప్రతి విద్యార్థి తనకు తానే ఒక 'చాట్‌జీపీటీను' తయారు చేసుకునే స్థాయికి ఎదగాలని ఐబీఎం క్వాంటమ్ ఇనిటియేటివ్స్ లీడ్ డాక్టర్ ఎల్. వెంకట సుబ్రహ్మణ్యం సూచించారు. "మీ స్వంత చాట్‌జీపీటీని రూపొందించండి, మీకు అవసరమైన విధంగా దాన్ని అభివృద్ధి చేయండి" అని ప్రోత్సహించారు.

### హ్యూమనాయిడ్స్ 'అవతార్స్'గా పనిచేస్తాయి :

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సైన్స్ అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్మన్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ భూమిని దాటి ఇతర గ్రహ వ్యవస్థల (బియాండ్ ప్లానెటరీ సిస్టమ్స్) పరిశోధన, డీప్ స్పేస్ ఎక్స్‌ప్లోరేషన్‌లో హ్యూమనాయిడ్స్ 'అవతార్స్'గా పనిచేస్తాయని చెప్పారు.

### విజ్ఞాన్స్ వర్సిటీ, ఏఐఎంఎస్‌సీఎస్ ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం

ఏపీ స్పేస్ టెక్ సమ్మిట్2026లో భాగంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ (అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్)ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌లోని ఏఐఎంఎస్‌సీఎస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటరామన్‌తో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు.

### అంతరిక్ష పరిశోధనలే ఆధునిక జీవనానికి ఆధారం

'నేడు అంతరిక్ష పరిశోధనలు లేని ఆధునిక జీవితాన్ని ఊహించలేము. మన చేతిలోని సెల్‌ఫోన్ నుండి టీవీ ప్రసారాల వరకు, ఆరోగ్య రంగం నుండి వ్యవసాయం వరకు ప్రతిదీ స్పేస్ టెక్నాలజీతోనే ముడిపడి ఉంది' అని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు.

### 3540 బిలియన్ డాలర్ల స్థాయికి చేరుకోవాలి

ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ దాదాపు 500 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉందని, అందులో అమెరికా 200 బిలియన్, చైనా 70 బిలియన్ డాలర్ల వాటా సాధిస్తుండగా, భారత్ మాత్రం 78 బిలియన్ డాలర్ల వద్దే ఉందని విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.

### శాస్త్రీయ దృక్పథాన్ని పెంచడమే లక్ష్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు వివిధ విద్యా సంస్థల సహకారంతో నిర్వహిస్తున్న 'సౌత్ ఇండియా రాకెట్రీ ఛాలెంజ్' విద్యార్థుల ఆలోచనా సరళిలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది' అని ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేసినేని వెంకటేశ్వర్లు అన్నారు.

### జిజ్ఞాస ఉన్నచోటే జ్ఞానం ఉదయిస్తుంది

'విద్యార్థులలో ఉండే అంతులేని జిజ్ఞాస జ్ఞానాన్ని సంపాదించడానికి ఒక వారధి వంటిది. ఆ జిజ్ఞాసే కాలక్రమేణా జీవిత ఆశయంగా మారుతుంది' అని విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయి పరిశోధనా కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో త్వరలోనే క్యాంపస్‌లో మూడు ప్రతిష్ఠాత్మక కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన ప్రకటించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, హైదరాబాద్‌లోని అనంత్ టెక్నాలజీస్ సీఎండీ విజ్ఞాన్స్ యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఏపీ స్పేస్‌టెక్ అకాడమీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. శేషగిరిరావు, ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, వివిధ విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ మహోత్సవములకు సర్వం సిద్ధం

## - నేటి నుంచి 88వ మహోత్సవములు ప్రారంభం - సభ ప్రాంగణానికి చేరుకుంటున్న భక్తులు





**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఫాదర్ ఏం దేవదాస్ అయ్యగారికి, దేవుడు బయలు పరిచిన బైబిల్ మిషన్ 88వ మహోత్సవములకు సర్వం సిద్ధమైంది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట వేయబడిన విశాల పందిరిలో ఆది, సోమ, మంగళ మూడు రోజులపాటు దేవునికి మహిమ కరముగా జరిగే మహోత్సవములకు పూర్తి ఏర్పాట్లు చేపట్టినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యూల్ కిరణ్ తెలిపారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో వేయబడిన పందిరిలో ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా భక్తులందరూ ఐక్యంగా ప్రార్ధనలో ఏకీభవిస్తారని చెప్పారు. మూడు రోజులపాటు ఉచిత బస, నివాస, త్రాగునీరు, వాడుకనీరు ఏర్పాట్లు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. భక్తుల భద్రత ను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, మరియు ప్రైవేటు భద్రత సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. వీరితోపాటు పలు కమిటీలు ఆయా పనులను పర్యవేక్షిస్తున్నారు అన్నారు. పారిశుద్ధ్యం లో భాగంగా రోజువారి అవసరతలను తీర్చుకునేందుకు ప్రత్యేకంగా సదుపాయాలు స్థిరమైన మరుగుదొడ్లతో పాటు, పోర్టబుల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచారు. ప్రధాన కూడలి, సభ వేదికపై సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. సీసీ కెమెరాలు ఫుటేజ్ ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేశారు.బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె . శామ్యూల్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు , సెక్రటరీ రెవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రెవరెండ్ డి. సుధాకర్ , రెవరెండ్ జె. ఆగమన రావు , రెవరెండ్ ఎం. రవి మరియు గవర్నింగ్ బాడీ సభ్యులు సారధ్యంలో వివిధ కమిటీల కృషితో ఈ ఏడాది ఆధ్యాత్మిక క్రైస్తవ ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు.

**సభ స్థలానికి తరలి వచ్చిన భక్తులు..**

మహోత్సవాల ప్రాంగణానికి శనివారం సాయంత్రం భక్తులు తరలివచ్చారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని శనివారం ప్రత్యేక ప్రార్ధన సమావేశం జరిగింది. క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు, క్రైస్తవ కీర్తనలు, మధుర సంగీతం, వాక్య ఉపదేశాలు కొనసాగాయి. పరిశుద్ధ ఆదివారం ఆరాధన మహోత్సవాల ప్రాంగణంలో కొనసాగుతుంది.



# పారిశుద్ధ్య మెరుగుదలకు కృషి చేయాలి

**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ప్రజారోగ్య శాఖాధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మూడ వార్డు వార్డు లోని ఈటి కాలనీ, డాశీగే వీధి, భాస్కరరావు దిబ్బ, పాలద్రి కాలువలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి, నీటిపారుదలకు ఆటంకం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. పాలద్రి కాలువలో అక్కడక్కడ ఉన్న వ్యర్ధాలను వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. వార్డులో జరుగుతున్న ఇంటింటి చెత్త సేకరణ పనులను పరిశీలించారు. వార్డు లలో చెత్తను తరలించే ట్రాక్టర్ డ్రైవర్, పని వారితో మాట్లాడి పాయింట్ లలో చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని శానిటరీ సెక్రటరీ లకు ఆదేశించారు. ఆయా వార్డులలో స్థానిక ప్రజలు దుకాణదారులతో మాట్లాడి చెత్తను కాలువలలో వేయకుండా పురపాలక సంఘ వాహనాలకు అందించాలని కోరారు. శానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ, శానిటరీ సెక్రటరీలు, సిబ్బశీది పాల్గొన్నారు.




# లోయల ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**వినుకొండ మేజర్ న్యూస్:** వినుకొండ బాలికల దినోత్సవం మరియు 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని లోయల ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బాల బాలికలకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ అంతోనీ ప్రసాద్ ప్రారంభించారు. విద్యార్థిని విద్యార్థులు సైనికులుగా, డాక్టర్స్, టీచర్స్, జాతీయ నాయకుల వేషధారణలు మరియు ,తెలుగింటి సాంప్రదాయ దుస్తులు ధరించి చూపరులను అలరించారు . ప్రధానోపాధ్యాయులు బాల శౌరయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు జీవితం లో క్రమశిక్షణ మంచి నడవడిక కలిగి, అన్ని రంగాలతో పాటు ముఖ్యం గా. చదువులో రాణించాలని, దేశభక్తి కలిగి మంచి నాయకులు గా తయారవ్వాలని ఆకాంక్షించారు. చివరిగా మహిళలకు ఏర్పాటుచేసిన ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లి దండ్రులు, ఉపాధ్యాయిని లు వీర, అంజలి, వాణి, అనీల, శారదా, రాజేశ్వరి ఉపాధ్యాయులు జయరావు మాస్టర్, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# పట్టుబడ్డ సొత్తు సక్రమంగా సంపాదించినదే

## - ఆధారాలు పోలీసులకు అందించిన గురునాథం

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి బాలాజీరావుపేట మహేంద్ర కాలనీలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు చేపట్టిన ఆకస్మిక తనిఖీల్లో భారీ సొత్తు లభించిన సంగతి తెలిసిందే. 700 గ్రాముల బంగారం, 15 కిలోల వెండి, రూ. 54.60 లక్షలు గురవమ్మ ఇంట్లో అభించాయి. సొత్తు ఆమె అల్లుడు గురునాథంకు చెందినవిగా పోలీసులు నిర్ధారించారు. పోలీసుల తనిఖీల్లో లభించిన సొత్తు తనదేనంటూ గురునాథం త్రీ టౌన్ పోలీసులకు తెలిపారు. శనివారం న్యాయవాదితో కలసి వచ్చి తను ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడలేదని, వ్యాపారం చేసుకుని సంపాదించానంటూ సొత్తుకు సంబంధించిన కొన్ని బిల్లులను పోలీసులకు అందజేసినట్లు సీఐ సాంబశివరావు తెలిపారు. మిగిలిన వాటికి సంబంధించి బిల్లులు అందించేందుకు కొద్దిగా సమయం కోరినట్లు సీఐ తెలిపారు. పట్టుబడ్డ సొత్తులో ఆధారాలు చెల్లించని వాటిని ఆదాయపు పన్నుశాఖ అధికారులకు అప్పగించినట్లు సీఐ సాంబశివరావు తెలిపారు.

# కొత్త అంబాపురంలో ఉచిత పశు వైద్య శిబిరం

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలంలో కొత్త అంబాపురంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు ప్రభుత్వం ఈ నెల 19 నుంచి 31 వరకు చేపట్టిన ప్రత్యేక శిబిరాల్లో భాగంగా ఆరో రోజు మండల పశువైద్యాధికారి ఉమామహేశ్వరి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది గ్రామంలోని పశువులు గొర్రెలు కోళ్ల కు వైద్య బృందం పరీక్షలు నిర్వహించారు ఉచితంగా మందులు అందజేశారు




# 29 నుండి జరిగే ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయండి

## - జెవివి రాష్ట్ర నాయకులు వెంకట్రావు

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా ఈ నెల 29 నుండి జరిగే వ్యవసాయ, సైన్స్ ఎగ్జిబిషన్‌ను జయప్రదం చేయాలని జె.వి.వి. రాష్ట్ర నాయకులు జి.వెంకట్రావు కోరారు. శనివారం గుంటూరులోని ప్రభుత్వ స్కూల్స్‌లో జె.వి.వి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జె.వి.వి నాయకులు బాలబయన్న మ్యాజిక్ ప్రదర్శనలు చేశారు. ప్రదర్శన అనంతరం ఎ.ఐ.కె.యస్ అధ్వర్యంలో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజాన మందిరంలో జరిగే 4 రోజుల పాటుఎ వ్యవసాయ, సైన్ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రదానంగా వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, ప్రత్యామ్నాయ విధానాలు, పుస్తకాల ప్రదర్శనలు ఉంటాయని, వీటితో పాటు జాతీయ స్థాయిలో ప్రముఖులతో పలు అంశాలపై సెమినార్లు జరుగుతున్నాయని, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వీటిలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి జిల్లా కార్యదర్శి జాన్‌బాబు, జి.వెంకట్రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం




**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ఐదవ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) లత అన్నారు. గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ గౌరవనీయులు సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం బ్రాడిపేటలోని మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ఐదవ అదనపు సివిల్ జడ్జి లత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా “అంతర్జాతీయ బాలిక దినోత్సవం” ను పురస్కరించుకుని “మహిళలు, చిన్నారులపై జరుగుతున్న సైబర్ నేరాలు” అనే అంశంపై విద్యార్థులు, విద్యార్థినులకు అవగాహన కల్పించారు. న్యాయమూర్తి లత మాట్లాడుతూ, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సామాజిక మాధ్యమాల అధిక వినియోగం వల్ల విద్యార్థులు తెలియకుండానే సైబర్ నేరాలకు ఎలా గురవుతున్నారో ఉదాహరణలతో వివరించారు. విద్యార్థినులు తమ కుటుంబానికి ఎంత ముఖ్యమో గుర్తించి బాధ్యతగా మెలగాలని సూచించారు. యుక్త వయస్సులో ఉండే ఆకర్షణలు, సామాజిక మాధ్యమాల ప్రభావం వలన వచ్చే ప్రమాదాలపై అవగాహన కలిగి, వీటికి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. సామాజిక మాధ్యమాలను అవసరానికి పరిమితంగా మాత్రమే ఉపయోగించాలని, మితిమీరిన వినియోగం అనర్ధాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎవరితోనూ వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను షేర్ చేయకూడదని, ఆన్‌లైన్‌లో తెలియని వ్యక్తులతో పరిచయాలు, చాటింగ్ చేయడం ప్రమాదకరమని తెలియజేశారు. టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటే లాభాలు ఉంటాయని, దుర్వినియోగం చేస్తే జీవితంపై తీవ్రమైన ప్రభావాలు పడతాయని స్పష్టం చేశారు. విద్యార్థి దశలో చదువులపై ఏకాగ్రత పెట్టి, ఉన్నత విద్య సాధించి, జీవితంలో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, గురువులకు, తమ ప్రాంతానికి మరియు దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ధైర్యంగా ముందుకు సాగుతూ, సురక్షిత వాతావరణంలో ఉండి తమను తాము రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. మాస్టర్ మైండ్స్ జూనియర్ కాలేజీ డైరెక్టర్ మట్టుపల్లి మోహన్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించేందుకు నిరంతర కృషి చేయాలని సూచించారు. నేటి కాలంలో సెల్‌ఫోన్ వినియోగం అధికంగా పెరిగిందని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులు తమ లక్ష్యాలపై పూర్తి దృష్టి సారించగలరని తెలిపారు. కార్యక్రమంలో అరండల్ పేట ఎస్.ఐ. ఏడుకొండలు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఏఎంఆర్ నెట్ వర్క్ సమావేశం

## హాజరైన ఇండియా - యూకే నిపుణులు



మంగళగిరి, మేజర్ న్యూస్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో బుధవారం నుంచి ప్రారంభమై యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ప్రత్యేక సమావేశం శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఈ సమావేశానికి ఇండియా-యూకే దేశాల పరిశోధనా రంగ నిపుణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కీలక సమావేశానికి ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అతిథ్యమ్ అందించింది. ఏఎంఆర్ వాడకం, వ్యాధి నిరోధకతపై పరిశోధనలు, వీటిని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన ప్రణాళికల రూపకల్పనం కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగిన ఈ సమావేశానికి ఇండియా, యూకే దేశాల నుంచి పరిశోధకులు, వైద్యులు, పశువైద్య రంగ నిపుణులు, ప్రజారోగ్య ప్రముఖులు హాజరయ్యారు. ఏఎంఆర్ పై ఈ రెండు దేశాల నిపుణుల మధ్య సహకారం పెంపొందించడమే సమావేశపు ప్రధాన ఉద్దేశమని సమావేశ పర్యవేక్షకులు డాక్టర్ జయశీలన్ మురుగయ్యన్ పేర్కొన్నారు. యూకే లోని లీడ్స్ యూనివర్సిటీ నుంచి డాక్టర్ సువర్ణ మిత్రా, డాక్టర్ మహుదా రాస్, బోస్ ఇనిస్టిట్యూట్ అండ్ యూనివర్సిటీ ఆఫ్ ఖుర్వాన్ నుంచి డాక్టర్ జమూర్ ఘోష్, ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ నుంచి డాక్టర్ శోభనలు ప్రత్యేక ఆహ్వాని తులుగా సమావేశానికి విచ్చేశారు. అంతేకకుండా సీఎస్ఐఆర్ (నాగ్ పూర్), ఢిల్లీ జేఎన్టీయూ, ఐఐటీ కాన్పూర్, జిందాల్ యూనివర్సిటీ, చెన్నై కెన్సర్ ఇనిస్టిట్యూట్ నుంచి నిపుణులు కూడా హాజరయ్యారని డాక్టర్ జయశీలన్ వివరించారు. శనివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశంలో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య సతీష్ కుమార్ ప్రసంగించారు.

# సౌత్ జోన్ క్రికెట్ జట్టుకు విజ్ఞాన్ నిరులా విద్యార్థిని

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగర శివారు విజ్ఞాన్ నిరులా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఫర్ విమెన్ లో సి ఎస్ సి డేటా సైన్స్ విభాగపు విద్యార్థిని మనుబోతుల చైత్రిణి రెడ్డి సౌత్ జోన్ క్రికెట్ జట్టుకు ఎంపికై, జె ఎన్ టీ యూ, కాకినాడ కు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాధిక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నా యూనివర్సిటీ, చెన్నైలో 2026 జనవరి 26 నుండి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్న దక్షిణ జోన్ క్రికెట్ పోటీలలో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. రాధిక, చైర్మన్ డా. లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు, అధ్యాపక వర్గం చైత్రిణి రెడ్డిని హృదయపూర్వకంగా అభినందిస్తూ, ఆమె క్రీడా ప్రతిభ మరింత వికసించి జాతీయ స్థాయిలో కూడా విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.




# బాలిక శక్తి దేశానికి ప్రాణాధారం

## డా. ఎస్. విద్యాధర



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: స్థానిక చేబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ (చిప్స్) లో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 'జాతీయ బాలికా దినోత్సవాన్ని' శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'దేశాభివృద్ధిలో బాలికల పాత్ర' అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. విద్యాధర మాట్లాడుతూ, సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్షను పోగొట్టి, వారికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం పురోగమిస్తుందని పేర్కొన్నారు. నేటి తరం బాలికలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, వారి రక్షణ మరియు విద్య పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కల్పిస్తున్న చట్టాలు, పథకాలపై అవగాహన పెంచుకుని, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను చేరుకోవాలని విద్యార్థినులకు సూచించారు. అనంతరం వక్తృత్వ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. జె. సుబ్బారావు తో పాటు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవేంకటేశ్వర స్వామి గానామృతం



తెనాలి, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ రావు పేట లోనీ ప్రియా థియేటర్ ఎదురు గల కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు ఏడుకొండలస్వామికి ఏడు శనివారములు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమం ఆరవ పర్యాయం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేష పూజాది కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సంకీర్తన బృందం అధ్యక్షురాలు మూర్తి అనురాధ నేతృత్వంలో బృంద సభ్యులు, మహిళా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్టు అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు దివ్వెల వెంకట శ్రీనివాసరావు కు ట్రస్ట్ సభ్యులు జ్ఞాపిక ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు ఆర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమం ఏడు శనివారాలు పాటు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏడు పర్యాయాల పాటు నిర్వహించే గానామృతం ఐదో పర్యాయం కొనసాగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లు తెలిపారు . దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూ దాన విరాళం సేకరించడం జరుగుతుందని ,దాతలు తమకు తోచిన విరాళం అందజేసి సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు భక్తులు సుమారు 20 అడుగుల మేర భూదాన విరాళమును ట్రస్టుకు అందజేశారు..కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ, కోట బద్రీనాథ్ గుప్తా,రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్ ,గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, కాలే పల్లి రాజశేఖర్, బచ్చు లీలా ప్రసాదరావు, కోట రవిశంకర్, గర్లపాటి అశోక్, సంకీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ భావనా ఋషి స్వామి కళ్యాణ మహోత్సవం

తెనాలి, మేజర్ న్యూస్ : శ్రీ భద్రావతీ సమేత శ్రీ భావ నా ఋషి స్వామి వారి కళ్యాణ మహోత్సవం శనివారం అత్యంత వైభవపేతంగా జరిగింది. ఉదయం స్వామి అమ్మవార్ల ఎదుర్కోల ఉత్సవం నిర్వహించారు. గాడిబావి సెంటర్లో గల శ్రీ భద్రావతి సమేత శ్రీ భావన ఋషి స్వామి వారి మణిమయ కళ్యాణమండపం నందు మరో భద్రాద్రిని తలపించే విధంగా వేలాదిమంది పద్మశాలీయ మహిళా మణులు పద్మశాలీయ సంఘీయులు వేదమంత్రాలతో వ్యాఖ్యాతల ప్రసంగాలు మంచి ముత్యముల తలంబ్రాలు స్వామి అమ్మవార్లకు సమర్పించి కళ్యాణ మహోత్సవం అత్యంత కన్నుల పండుగ నిర్వహించినారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు జొన్నాదుల కృష్ణ సత్యనారాయణ, జొన్నాదుల కోటేశ్వరరావు, పద్మశాలీయ బహుత్తమ సంఘ గౌరవాధ్యక్షులు జొన్నాదుల మహేష్, అధ్యక్షులు తిరువీధుల సాంబశివరావు, ఆలయ చైర్మన్ చిన్నం హరిగోపాల్, ప్రధాన కార్యదర్శి పంచుమర్తి భాస్కర్, కోశాధికారి గట్టు బాల శ్రీనివాసరావు, దీవి హేమంత్ కుమార్, అక్కల శ్రీరామ్, గుంటి వెంకట్, జొన్నాదుల మదన్మోహన్, ఆకురాతి శ్రీనివాసరావు, తాడిపర్తి శ్రీనివాసరావు, గుంటి ధనలక్ష్మి, సంఘీయులు పాల్గొన్నారు.

# ఘనంగా పరిటాల రవీంద్ర వర్ధంతి



తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో శనివారం నాడు మాజీ మంత్రి పరిటాల రవీంద్ర వర్ధంతిని కూటమి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ పరిటాల రవీంద్ర అధికారం ఉన్న లేకపోయినా పేద ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని,ప్రతి సంవత్సరం కొన్ని వందల జంటలకి ఉచితంగా వివాహాలు చేసేవారని,ఇప్పటికి ఆయనను ఒక దేవుడిగా కొలుస్తారని,అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మోహన్ రెడ్డి, ఆరిఫ్, పరీఫ్, అంజయ్య,అప్పారావు, కోటేశ్వరరావు, హనుమంతరావు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి

గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ : గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా ఎంపిక కాబడిన 12 మంది ఔట్సోర్సింగ్ సిబ్బందికి గత 11 నెలల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారిని 11 నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినప్పటినుండి ఆసుపత్రి అధికారులు వారి చేత పనిచేయిస్తున్నారన్నారు. అన్ని రకాల ఎంపిక ప్రక్రియలు పూర్తిచేసి నియమించబడి పనిచేస్తున్న దిగువ స్థాయి సిబ్బందికి ఇంత సుదీర్ఘకాలం జీతాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. అతి తక్కువ వేతనంతో శ్రమ చేసే ఈ సిబ్బంది జీతాల చెల్లింపుకు అవసరమైన సాంకేతిక అనుమతులు పొందే విషయంలో అధికారులు సకాలంలో స్పందించకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ఈ విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వారి జీతాలు చెల్లింపుకు గల ఆటంకాలన్నీటిని తొలగించి వెంటనే జీతాలు చెల్లించబడేట్లు, వారికి ప్రావిడెంట్ ఫండ్,ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు అమలు జరిగేట్లు చూడాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవం అవగాహన సదస్సు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల నందు జాతీయ బాలిక దినోత్సవఅవగాహన సమావేశం జరిగింది. సమావేశమునకు పిహెచ్సి వైద్యాధికారి ఇందిరా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2008 నుండి జరుపుకుంటున్నామని, ముఖ్యంగా బాలికల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల తదితర అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యం అని తెలియజేశారు. బాలికల విద్య, ఆరోగ్యం, పోషణ పై అవగాహన పెంచడం, బాలికల హక్కులను ప్రోత్సహించటం, లింగ వివక్షను తొలగించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం ద్వారా, సమాజంలో బాలికల అభివృద్ధి, సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ శోభా దేవి మాట్లాడుతూ బాలికల సాధికారతకు భేటీ బచావో బేటి పడావో, సుకన్య సమృద్ధి యోజన, పోషణ అభియాన్ తదితర ప్రభుత్వ కార్యక్రమాలు తోడ్పడుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో పిహెచ్సి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వంకదార సుబ్బారావు, సిహెచ్ఓ. బుజ్జి, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థు నులు తదితరులు పాల్గొన్నారు.

## "జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్" శిక్షణ తరగతులు



**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండ మండలం ఏనుగుపాలెం గ్రామంలో జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ చేపట్టిన ట్రైనింగ్ లో ఐసిఆర్పిలు మరియు ట్రైనింగ్ ఐసిఆర్పీలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది. మండలంలోని ఎంపిక చేసుకున్న గ్రామాలలో రైతులందరూ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటించే విధంగా రైతులకు సహకరించాలని ఫార్మర్ మాస్టర్ ట్రైనర్ అబ్బూరి శివలక్ష్మి కోరారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా ప్రకృతిలో సహజసిద్ధంగా లభించే పదార్థాల ద్వారా తయారుచేసిన ద్రవజీవామృతం, ఘనజీవామృతం, అజ్ఞాస్త్రం, బ్రహ్మాస్త్రం, కోడిగుడ్డు నిమ్మరసం ద్రావణం, చేప బెల్లం ద్రావణం వంటివి వాడి భూమి ఆరోగ్యాన్ని మెరుగుపరిచి తద్వారా రసాయన అవశేషాలు లేని ఆహార పదార్థాలను ఉత్పత్తి చేసే విధంగా రైతులను మోటివేట్ చేయాలని పిలుపునిచ్చారు. ఐ సి ఆర్ పి లు రేణుక, అరుణ, గోవిందు, ట్రైనింగ్ ఐ సి ఆర్ పి లు ఇందిరా ప్రియదర్శిని, కృష్ణవేణి, విజయ భాయి, అనురాధ భాయి, స్నేహలత, వెంకట్రావు, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## గురజాలలో స్వచ్ఛ రథం ప్రారంభం




**గురజాల మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గురజాలలోని టిడిపి కార్యాలయం వద్ద స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ఇతర నేతలు రధాని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు గ్రామాల్లో వార్డుల్లో పారిశుధ్యం పై అవగాహన సదస్సు కల్పించడమే ఈ రథం యొక్క ముఖ్య ఉద్దేశం.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం



**తెనాలి మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో బస్ స్టాండింగ్ అవుట్ గేటు ఎదురుగానున్న ఈ కన్వెన్షన్ హాల్ లో ఒకేషనల్ ఎక్సలెన్స్ అవార్డులు శనివారం అందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన వారిని ఘనంగా సత్కరించారు. బ్యాంకింగ్ రంగంలో దావులూరి లక్ష్మీ కాంతారావు, పోస్టల్ డిపార్ట్మెంట్లో కొల్లూరు రమేష్, కల్చరల్ విభాగంలో గెరా రాజశేఖర్, ఏపీఎస్ఆర్టీసీ లో దేవిరెడ్డి సాంబయ్య, యోగ గురువు కె వి న్ కె కిషోర్, సోషల్ సర్వీస్ ది తెనాలి టౌన్ అండ్ సరౌండింగ్ డెవలప్మెంట్ అసోసియేషన్, రోటరీ విభాగంలో ఆలపాటి కిరణ్ చౌదరి లను అవార్డులు అందించి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన, పద్మశ్రీ డాక్టర్ ఎస్.వి.రామారావు ముఖ్యఅతిథిగా డాక్టర్ బాబు ఆరు వడ్లమూడి, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి జి వెంకటనారాయణ, రోటరీ సభ్యులు సన్మాన గ్రహీతల బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర దిశగా స్వచ్ఛ మంగళగిరి

### మంత్రి నారా లోకేష్ సూచనలతో మంగళగిరిలో స్వచ్ఛతకు కొత్త ఊపిరి
### తడి చెత్తతో ఎరువు తయారు చేసే యంత్రాలు, రిసైకిల్ కేంద్రాలతో స్వచ్ఛ మంగళగిరి






**మంగళగిరి మేజర్ న్యూస్ :** మంగళగిరితాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర నినాదానికి అనుగుణంగా స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నట్లు టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మున్సిపల్ కమిషనర్ అలీమ్ భాష తెలిపారు.రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు రోజుకు 100 కిలోలకుపైగా చెత్త ఉత్పత్తి అయ్యే ప్రాంతాలలో తడి చెత్తతో ఎరువు తయారు చేసే యంత్రాలను ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్లో ఎరువు తయారు చేసే యంత్రాలను మున్సిపల్ కమిషనర్ అలీమ్ భాష, అడిషనల్ కమిషనర్ శకుంతల, పోతినేని శ్రీనివాసరావు, జవ్వాది కిరణ్ చంద్ సంయుక్తంగా ప్రారంభించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలు, పంచాయతీల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించినట్లు కమిషనర్ అలీమ్ భాష వెల్లడించారు.ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు, జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ రోజుకు అధికంగా చెత్త ఉత్పత్తి అయ్యే ప్రాంతాలను గుర్తించి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో, అక్షయపాత్ర కేంద్రం వద్ద, మంగళగిరి రైతు బజార్ ప్రాంతాల్లో మొత్తం నాలుగు ఎరువు తయారు చేసే యంత్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.అలాగే రిసైకిల్ రీయూజ్ భావనను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లే ఉద్దేశంతో, ఉపయోగంలో లేని కానీ ఇతరులకు ఉపయోగపడే బట్టలు, పుస్తకాలు, గృహోపకరణాలు తదితర వస్తువులు ఉచితంగా పొందేందుకు వీలుగా మూడు ప్రత్యేక రిసైకిల్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అవసరమైన వారు ఈ కేంద్రాల ద్వారా అవసరమైన వస్తువులను స్వీకరించవచ్చని స్పష్టం చేశారు.స్వచ్ఛ మంగళగిరి కార్యక్రమాన్ని ఒక నిరంతర కార్యక్రమంగా కొనసాగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో అమలు చేస్తున్నామని ఈ సందర్భంగా పోతినేని శ్రీనివాసరావు, జవ్వాది కిరణ్ చంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మార్కెట్ యార్డ్ కార్యదర్శి ప్రభారాణి, డైరెక్టర్ బైరబోయిన శ్రీనివాసరావు, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాలలో ఘనంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీల్లో స్వచ్ఛ కార్యక్రమాలు ను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. స్వచ్ఛ రథ0. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా హాజరైన స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మి జండా ఊపి ప్రారంభించారు. ముందుగా మండల పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీగా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని పెద్ద ఎత్తున మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్. జబీన్, మండల టిడిపి అధ్యక్షురాలు కేసం నేని శ్రీ అనిత, గ్రామ సర్పంచ్ బి. ఖుషి భాయ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, తాళ్ల అశోక్, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు గార్లపాటి కోటేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు చుండూరు ఉమామహేశ్వరరావు, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, కె జోగేంద్ర ప్రసాద్, తాసిల్దార్ ఐ సునీత, డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ, పంచాయతీ కార్యదర్శి తెనాలి మురళి, ఏ వెంకటరావు, కొండపనేని చటర్జీ,, గద్దె వాసు, కేసం నేని వాసు బాబు, తోట భూలక్ష్మి, ఆశ కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 22న చేనేత గర్జన

### నేతన్నల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా చేనేత గర్జన పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ




**మంగళగిరి మేజర్ న్యూస్ :** చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 22వ తేదీన జరిగే చలో మంగళగిరి చేనేత గర్జన గోడ ప్రతులను, కరపత్రాన్ని శనివారం మంగళగిరి పట్టణంలోని శ్రీ భద్రావతి సమేత భవన ఋషి దేవస్థానంలో ఆవిష్కరించారు. చేనేత కార్మిక సంఘాల, సహకార సంఘాల, వస్త్ర ఉత్పత్తిదారుల, వస్త్రవిక్రయదారుల సంఘాల ఆధ్వర్యంలో జరిగే చేనేత గర్జన కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండి చేనేత చేనేత చేనేత కార్మికులను కదులుతున్నట్లుగా వారు తెలిపారు. ఈ సందర్భంగా చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం మంగళగిరిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం గాలిగోపురం నుండి నూతన సర్కిల్ వరకు మహా ప్రదర్శన, అనంతరం నేతన్న సర్కిల్ ఎన్నారై హాస్పటల్ వై జంక్షన్ వద్ద సభ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో చేనేత రంగానికి 25 వేల కోట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 2000 కోట్లు చేనేత రంగానికి కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ 203 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వాగ్దానం చేసిన మేరకు ప్రతి సంవత్సరం 25వేల రూపాయల ఆర్థిక సహకారం నేతన్నలందరికీ చేనేత ఉపవృత్తులు చేసుకునే కార్మికులకు కూడా జాప్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చేనేతలందరికీ 200 యూనిట్ల విద్యుత్ ఉచిత పథకాన్ని వెంటనే అమలుపరచాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం హ్యాండ్లూమ్ బోర్డును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాల పాలక వర్గానికి ఎన్నికలు వెంటనే నిర్వహించాలి అని అన్నారు. నేతన్నలకు మూడు సెంట్లు భూమి ఇచ్చి అందులో వర్క్ షెడ్లను ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆకలి చావులతో ఆత్మహత్యలతో మరణించిన చేనేత కార్మిక కుటుంబాలకు రూ 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి. ఈ కార్యక్రమంలో చేనేత సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు పిల్లల మర్రి నాగేశ్వరరావు. పిల్లలమర్రి బాలకృష్ణ, బండారు ఆనందప్రసాద్. బుధవరపు బాలాజీ. కట్టా దుర్గారావు. దామర్ల శ్రీకృష్ణ. ముప్పన వీర్రాజు. కాసుల రవికుమార్. రామనాథం పూర్ణచంద్రరావు. మర్రివాడ వెంకట్రావు. నందం బ్రహ్మేశ్వర రావు. అండగుంట నారాయణ. బత్తూరి మోహన్రావు. గజవల్లి వెంకట కృష్ణారావు. కటికాల వెంకటేశ్వర్లు. డోకుపర్తి రామారావు. యనమల శివరాం ప్రసాద్. రాపోలు జగన్. దొకుపర్తి రామారావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విన్నపం.. జడ్పిటిసి తక్షణ పరిష్కారం: డోకిపర్రులో బాగుపడ్డ రైల్వే బ్రిడ్జి రహదారి

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మేడికొండూరు మండల పరిధిలోని డోకిపర్రు గ్రామంలో ప్రయాణికులకు పెను సవాలుగా మారిన రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. శాంతినగర్ వెళ్లే ప్రధాన దారిలోని రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు భారీగా కోతకు గురవడంతో, వాహనదారులు మరియు పాదచారులు ఆ దారిన వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. నిత్యం నానా ఇబ్బందులు పడుతున్న శాంతినగర్ వాసులు, ఈ విషయాన్ని మండల జడ్పిటిసి కందుల సిద్దయ్య దృష్టికి తీసుకువెళ్లారు. ప్రజా సమస్యపై సానుకూలంగా స్పందించిన ఆయన, హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. అనంతరం సొంత ఖర్చులతో క్రేన్‌ను రప్పించి, కోతకు గురైన గుంతలను పూడ్చివేయించారు. దీంతో రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి. తమ సమస్యను గుర్తించి, ఇంత త్వరగా పరిష్కరించిన జడ్పిటిసి కందుల సిద్దయ్యకు గ్రామస్తులు మరియు శాంతినగర్ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మత్తులో చిత్తు కావద్దు.. లక్ష్యం వైపు సాగాలి – విద్యార్థులకు సీఐ నాగూర్ మీరా హితవు

**మేడికొండూరు, మేజర్న్యూస్:** మేడికొండూరు మండలం విశదళ గ్రామంలోని ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై 'సంకల్పం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడికొండూరు సీఐ షేక్ నాగూర్ మీరా సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, క్షణికానందాన్ని ఇచ్చే మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. క్రమశిక్షణతో కూడిన విద్య, నిరంతర కృషితోనే ఉన్నత శిఖరాలను అధిరోహించడం సాధ్యమవుతుందని సూచించారు. అనంతరం విద్యార్థుల చేత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సుబ్బారావు, ఎన్నారై కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తిలక్, ఏవో సీతారామయ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న పార్టీ కార్యకర్తకు రూ. 2.5 లక్షల ఆర్థిక సాయం

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక రోజుల నుండి అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి నిరూపించారు. అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సిరిపురం తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ నన్నేకు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భారీ ఆర్థిక సహకారం అందింది. గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర ఆరోగ్య సమస్యలతో, ఆర్థికంగా చితికిపోయిన నన్నే పరిస్థితిని తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ దృష్టికి గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వరగాని పీఏసీఎస్ చైర్మన్ కడియాల గణేష్ బాబు తీసుకెళ్లారు. వారి చొరవతో, నన్నే మరియు ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ని కలవడం జరిగింది. కార్యకర్త కష్టాన్ని, పార్టీ పట్ల ఆయన నిబద్ధతను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి సహృదయంతో స్పందించి, తెలుగుదేశం పార్టీ తరపున తక్షణమే ఆర్థిక సహాయం అందించాల్సిందిగా ఆశనివారంవారంముఖ్యమంత్రి ఆదేశాల మేరకు, శనివారం సిరిపురం గ్రామంలో తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ షేక్ నన్నే కుటుంబ సభ్యులకు రెండు లక్షల యాభై వేల రూపాయల (రూ. 2,50,000/-) చెక్కును అందించారు. అంతేకాక, కేవలం ఆర్థిక సాయంతోనే ఆగకుండా, నన్నే కుటుంబానికి భవిష్యత్తులో అండగా ఉండేందుకు, ప్రతి నెలా పెన్షన్ అందేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కూడా ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించడం పార్టీ అగ్రనాయకత్వం కార్యకర్తలకు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేసింది. తమ కష్టాన్ని గుర్తించి, తక్షణమే స్పందించి, ఊహించని స్థాయిలో ఆర్థిక సహకారం అందించిన తెలుగుదేశం పార్టీ కి నన్నే కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జాతీయ బాలికా దినోత్సవం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్,:** పిడుగురాళ్ల పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల నందు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, బాల్యవివాహాలు, బాలికలు, మహిళలు అక్రమ రవాణా, లైంగిక వేధింపుల్లో వ్యతిరేకించాల్సిన పద్ధతుల గురించి వారు వివరించారు. తీసుకోవాల్సిన పోషక ఆహారం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఎస్ నాగమణి, వై శ్రీదేవి, పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ వనజ, పాఠశాల ఉపాధ్యాయులు, కిషోర్ బాలికలు, అంగన్వాడీ కార్యకర్త శాంతమ్మ పాల్గొన్నారు.

## గామాలపాడు లో స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు లో శనివారం స్కూల్ క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో పాఠశాలల అభివృద్ధి, విద్య పరంగా విధ్యార్థుల యొక్క ప్రగతి వంటి అంశాలపై చర్చించడం జరిగింది. అందులో భాగంగా ఇరికేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్టీ) కి చెందిన ఉపాధ్యాయులు యేషయ్య, అనురాధ లు విద్యార్థులకు ఉపయోగపడే భోధనోపకరణాలు తయారు చేసి సమావేశంలో ప్రదర్శించినట్లు కాంప్లెక్స్ ఛైర్మన్ విజయలలిత తెలిపారు. కాంప్లెక్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఇఓ 2 పినాకపాణి భోధనోపకరణాలను తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. కాంప్లెక్స్ సమావేశం లో కాంప్లెక్స్ కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు, రిసోర్స్ పర్సన్ యేషయ్య, ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దతు



**తెనాలి, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు శనివారం ఐసీడీఎస్ తెనాలి కార్యాలయం డిఈవో రమాకాంత్ కు సీఐటీయు నాయకులు సమ్మె నోటీసును అందించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 న సార్వత్రిక సమ్మె జరగనుంది. ఈ సమ్మెలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దతు ప్రకటించింది. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు హుస్సేన్ వలి ఉన్నారు.

## దూళిపాలా వీరయ్య చౌదరి వర్ధంతి సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరం

### వైద్య శిబిరాన్ని ప్రారంభించిన–ధూళిపాల




**పొన్నూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖామాత్యులు ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 32 వర్ధంతి సందర్భంగా చేబ్రోలు మండలంలోని చేబ్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా అందత్వ నిర్మూలన సంస్థ శంకర్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పొన్నూరు శాసన సభ్యులు దూళిపాలా. నరేంద్రకుమార్ పాల్గొన్నారు. ఈ శిబిరం నందు 265 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారిలో 75 మంది అర్హులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనినారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి పాతూరి నాగభూషణం జిల్లా పరిషత్ హైస్కూల్లో శ్రీ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం మాజీ జెడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్స్ లు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. పాతూరి సతీమణి, మాజీ సర్పంచ్ పాతూరి సుధారాణి, కుటుంబ సభ్యుల చేతుల మీదగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు, జామెంట్రీ బాక్స్ లు, పరీక్ష అట్టలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీమతి సుధారాణి మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యనభ్యసించాలన్నారు. విద్యతోపాటు సంస్కృతి, సాంప్రదాయాలు తెలుసుకుంటూ తాతలు, తండ్రుల నుండి వస్తున్న వృత్తులు, పనులను కూడా నేర్చుకోవాలన్నారు. సంపూర్ణమైన వ్యక్తిత్వంతో ముందుకు వెళ్లాలంటే అన్ని పనులు నేర్చుకొని ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతూరి సాయి కృష్ణ, శ్రీమతి వీరజ దంపతులు, శ్రీరామ్, సిద్ధార్థ, టీడీపీ నాయకులు అన్నే శరత్, శీలం శ్రీనివాసరావు, హెచ్ఎం శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మైక్ ఇవ్వకపోయినా.. గళం విప్పారు! గుండ్లపాలెం సభలో కౌలు రైతుల నిరసన

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మేడికొండూరు మండలం గుండ్లపాలెంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్న సభలో శనివారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సభలో జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ.. కౌలు రైతుల సమస్యలపై మంత్రికి వినతిపత్రం సమర్పించారు. భూ యజమాని సంతకం లేకుండానే 'అన్నదాత సుఖీభవ', పంట రుణాలు అందిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు.

## వేదికపై అడ్డగింత – మంత్రి వింత సలహా

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ఈ సందర్భంగా కౌలు రైతుల గోడును మైకులో వివరించేందుకు రామకృష్ణ ప్రయత్నించగా.. టీడీపీ కార్యకర్తలు ఆయనకు మైక్ ఇవ్వకుండా అడ్డుకుని, వేదికపై నుంచి దించేందుకు యత్నించారు. దీంతో రామకృష్ణ మైక్ లేకుండానే తన గళాన్ని వినిపిస్తూ.. "ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లయినా కౌలు రైతులకు న్యాయం చేసే కొత్త చట్టం ఎక్కడ?" అని నిలదీశారు. దీనిపై స్పందించిన మంత్రి పెమ్మసాని.. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెబుతూనే, భూ యజమానులకు వస్తున్న పెట్టుబడి సాయాన్ని వారే దయతలచి కౌలు రైతులకు ఇవ్వాలంటూ ఉచిత సలహా ఇచ్చి ప్రసంగాన్ని ముగించడం గమనార్హం.

## మేడికొండూరు ఉపాధ్యాయునికి జాతీయ గౌరవం

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మేడికొండూరు ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ హనీఫ్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఉర్దూ భాషాభివృద్ధికి, విద్యాబోధనకు ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ, ఆయనను జాతీయ పురస్కారం వరించింది. దేశ రాజధాని ఢిల్లీ వేదికగా, ప్రతిష్టాత్మక భౌమీ ఉర్దూ శిక్ష కరమచారీ సంఘ్ మరియు గాలిబ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో షేక్ అబ్దుల్ హనీఫ్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, భవిష్యత్తులో కూడా ఉర్దూ భాషాభివృద్ధికి తన సేవలను రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తానని తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన తమ ప్రధానోపాధ్యాయుడిని సహచర ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది మరియు స్థానికులు ఘనంగా అభినందించి, హర్షం వ్యక్తం చేశారు

## నేడే జాతీయ ఓటర్ల దినోత్సం

**గుంటూరు సిటీ, మేజర్ న్యూస్:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25న ప్రతి యేటా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిది గంటలకు ర్యాలీ ప్రారంభించడం జరుగుతుందని చెప్పారు. అనంతరం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఓటర్ల దినోత్సవం జరుగుతుందని తెలిపారు.

## సిరిపురం 'బెంగళూరు బేకరీ'లో మోసం.. కేజీ కేకులో 100 గ్రాములు తక్కువ

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మేజర్మండలంలోని సిరిపురం గ్రామంలో తూనికల కొలతల శాఖ అధికారులు కొరడా ఝుళిపించారు. సీఐ షేక్ జాన్ సైదా ఆధ్వర్యంలో గ్రామంలోని పలు షాపుల్లో శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో సిరిపురం మెయిన్ సెంటర్లోని 'బెంగళూరు బేకరీ'లో సీఐ స్వయంగా ఒక కేజీ కేకును కొనుగోలు చేశారు. ఆ కేకును తూకం వేయగా.. కేజీకి 100 గ్రాములు తక్కువ రావడాన్ని అధికారులు గుర్తించారు. వినియోగదారులను మోసం చేస్తూ తూకంలో తేడాలు చూపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. బేకరీ యజమానిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నట్లు సమాచారం.

## పిడుగురాళ్లలో "స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర"




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని 12వ సచివాలయం పరిధిలో ఉన్న 21, 22 వార్డులలో మన కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ఈ రోజున నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా వార్డులలోని ప్రజలు,కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది అందరూ కలసి "స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర" ప్రతిజ్ఞ చేయడం జరిగినది. తదుపరి వీధులను శుభ్రం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు పాండురంగ శ్రీను, 21వ వార్డు ఇన్చార్జి వల్లంబొట్ల నాగేశ్వరరావు, 22వ వార్డు ఇంచార్జి పణితి కాంతారావు, 269 బూతు కన్వీనర్ బొడ్డు మణిదీప్,265వ బూత్ కన్వీనర్ పణితి అఖిల్ గొడవర్తి పిచ్చయ్య, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసైనికుడి కుటుంబానికి అండగా 'జనసేన'.. రూ.5 లక్షల చెక్కు అందజేత

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ కోసం నిస్వార్ధంగా పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మరోసారి రుజువైంది. మేడికొండూరు మండలం విశదల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు పల్లెంపాటి హనుమంతరావు ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించిన అధిష్టానం, ఆయన కుటుంబానికి భరోసా కల్పించింది. ఈ క్రమంలో ఆదివారం తాడేపల్లిలోని శ్రీ అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో.. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎమ్మెల్సీ నాగబాబు మృతుని కుటుంబ సభ్యులకు 5 లక్షల విలువైన క్రియాశీలక సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. కష్టకాలంలో పార్టీ అండగా నిలబడటంతో కుటుంబ సభ్యులు ఉద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాద వెంకటేశ్వరావు, నియోజకవర్గ ఇంచార్జ్ బేతపూడి విజయ్ శేఖర్, పీఏసీ సభ్యులు లింగిశెట్టి శివప్రసాద్, మండల అధ్యక్షులు రాచర్ల నాగబాబు, అప్పికట్ల ఈశ్వరరావు, కందుల సైదయ్య, బర్కత్ అలీ, ఎర్ర గోపు నాగరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేరేచర్లలో వాహనాలు తనిఖీ

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం పేరిచర్ల లోని సాయి కృష్ణ పెట్రోల్ బంక్ వద్ద మేడికొండూరు పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో కార్లు, ద్విచక్ర వాహనాలను నిలిపి వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు పరిశీలించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారు, సరైన పత్రాలు లేని వాహనదారులపై అపరాధ రుసుములు విధించారు. మద్యం సేవించి వాహనం నడిపే వారి గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట ఉంచుకుని, నిబంధనలు పాటించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## సిరిపురంలో రైతులకు 'రాజముద్ర' పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

- ఉచితంగా పుస్తకాలు అందజేసిన ఎమ్మార్వో రాఘవరావు
- సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆదేశాలతో కార్యక్రమం

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, అందులో భాగంగానే నూతనంగా ముద్రించిన 'రాజముద్ర' పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు ఉచితంగా అందిస్తున్నామని మేడికొండూరు ఎమ్మార్వో జి. రాఘవరావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని సిరిపురం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాఘవరావు ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా తాడికొండ నియోజకవర్గ సీనియర్ నాయకులు, వరగాని పీఏసీఎస్ చైర్మన్ కడియాల గణేష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులపై ఎటువంటి భారం వేయకుండా ఉచితంగా పాస్ పుస్తకాలు అందించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ మర్రిపూడి రాంబాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కడియాల హనుమంతరావు, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు శంకర్, రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేశారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు 'వికసిత్ భారత్' రక్షక కవచం

- ఉపాధికి ఇక 'గ్యారంటీ'.. యువతకు భరోసా
- కొర్రపాడులో ఘనంగా గ్రామసభ.. హాజరైన వై.వి. సుబ్బారావు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** పల్లెల ముఖచిత్రం మారబోతోందని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పథకం కీలక పాత్ర పోషిస్తుందని భారతీయ జనతా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.వి. సుబ్బారావు స్పష్టం చేశారు. కొర్రపాడు గ్రామంలో వికసిత్ భారత్ స్కీమ్ బిల్లుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఉప సర్పంచ్ మద్దు మరియదాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు వై.వి. సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ.. ఈ నూతన చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని తెలిపారు. యువతకు, కూలీలకు స్థానికంగే ఉపాధి దొరుకుతుంది. రైతులకు, సామాన్యులకు ఆదాయ భద్రత లభిస్తుంది. స్వయం ఉపాధిని ప్రోత్సహించడంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్‌కు పెద్దపీట వేస్తారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని, తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కందుల సైదయ్య, పంచాయతీ కార్యదర్శి కీర్తి, వీఆర్వో విజయశ్రీ, వెల్ఫేర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస్, హార్టికల్చర్ అసిస్టెంట్ లలిత, గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానం

### తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు సంజీవ్ కుమార్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శరీరానికి రక్తం ఇంధనం లాంటిది. కొందరికి రక్తం ఎక్కువ ఉంటే మరికొందరికి చాలా తక్కువగా ఉంటుంది. మన జీవన విధానం.. పౌష్టికాహార లోపం.. వ్యాధి నిరోధక శక్తి మందగించడం వల్ల రక్తం కొరత ఏర్పడుతున్నది. ఈ లోటును పూడ్చేందుకు ఒకే ఒక్క అవకాశం.. రక్తం ఎక్కించడం. రక్తదానం చేసేవాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చు. ఆరోగ్య సమాజం కోసం ఇప్పుడు ఈ రక్తదాతలు అవసరమని తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు మోపర్తి సంజీవ్ కుమార్ అన్నారు స్వర్గీయ పరిటాల రవీంద్ర రక్తదాన యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి సారధ్యంలో రాయలసీమ ముద్దుబిడ్డ పరిటాల రవీంద్ర 21వ వర్ధంతి సందర్భంగా శనివారం తక్కెళ్ళపాడు గ్రామంలో మెగా రక్తదాన శిబిరాన్ని పరిటాల రవీంద్ర యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి మాట్లాడుతూ 2026 నుండి సుమారు 19 సంవత్సరాల పాటు నిరంతరంగా పరిటాల రవీంద్ర ప్రతి వర్ధంతికి క్రమం తప్పకుండా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి అందజేయడం జరుగుతుందని అన్నారు తక్కెళ్ళపాడుగ్రామానికి చెందిన తెలుగు యువత మాజీ అధ్యక్షులు సంజీవ్ కుమార్ పర్యవేక్షణలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో 217 మంది యువకులు తమ రక్తాన్ని అందజేశారు ఈ రక్తదాన శిబిరాన్ని మోపర్తి సంజీవ్ కుమార్ పెదకాకాని మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాసరావు తక్కెళ్ళపాడు గ్రామ పంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ జి ప్రసాదరావు ప్రారంభించారు ఈ సందర్భంగా మోపర్తి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ మానవ సహకారంతో ఎంతో విలువైన ప్రాణాలు కాపాడే మహా యజ్ఞాన్ని గొప్ప ఆశయంతో స్వర్గీయ పరిటాల రవీంద్ర యువసేన పనిచేయడం అందులో ఈరోజు తక్కలపాడు గ్రామం యువత భాగస్వాములవ్వటం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు మనిషి ప్రాణం అంతా రక్తంలోనే ఉందని స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలు కావాలని ముపర్తి సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు ఒకరి రక్తంతో ముగ్గురికి ప్రాణం తో సమానమని అన్నారు రక్త దాతలు చేసే మిల్లీ లీటర్ల రక్తం ఓ ముగ్గురి ప్రాణాలను కాపాడు తుంది' అని డబ్ల్యూహెచ్ఓ సూచిస్తుందని అన్నారు అది ఎలా అంటే రక్తం ఇవ్వగానే దాన్ని వివిధ కాంపోనెంట్లుగా విభజిస్తారు. దాత నుంచి సేకరించే రక్తాన్ని హోల్ బ్లడ్ అంటారు. ఆ రక్తంలో ప్లాస్మా, ప్లేట్లెట్స్, తెల్లరక్త కణాలు.. ఎర్ర రక్తకణాలు కలసిన ద్రవం వంటివన్నీ ఉంటాయి. ఒక హోల్ను కనీసం మూడు రకాల కాంపోనెంట్లుగా విడదీ స్తారు. అప్పుడు ఒక్కరి రక్తమే కనీసం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుంది. దీనిని మరిన్ని కాంపోనెంట్లుగా విడదీసే అవ కాశం ఉంటే మరిందరి ప్రాణాలు కాపాడుతుందని అన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్తదానం వల్ల దాతకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అందులో ముఖ్యంగా రక్తం దానం చేయడానికి ముందు రక్తదాత హెల్త్ ప్రొఫైల్ తెలుసుకుంటారు కాబట్టి ఎప్పటికప్పుడు మనం ఆరో గ్యంగా ఉన్నామో లేదో తెలుసుకునే అవకాశం ఉంటుంది. పెద్దపేగు, ఊపిరితిత్తులు, కాలేయం, గొంతు, ఊపిరితి త్తుల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు అన్నారు గుండె సంబంధిత వ్యాధులను నివారించడానికి రక్త దానం చేయడం మంచిదన్నారు కొలెస్టరాల్ స్థాయిలను తగ్గిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో తక్కెళ్ళపాడు గారపాడు తెలుగుదేశం పార్టీ యువతతో పాటు చిగురుపాటి సన్నీ కడియాల మణి హేమంత్ పెద్ద విక్రం తదితరులు పాల్గొన్నారు.

## కిమ్స్ శిఖర హాస్పిటల్ లో విజయవంతంగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీ



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** మెడిసిన్ విఫలమైన కాలేయాన్ని (లివర్) పునరుజ్జింపలేనపుడు కాలేయ మార్పిడి మాత్రమే ప్రాణాలను రక్షించే ఏకైక ఆశ. ఇద్దరు బ్రెయిన్ డెడ్ అయిన వారి కుటుంబసభ్యులను జీవన్ దాన్ ప్రతినిధులు సంప్రదించి ఆవయవదానం యొక్క విశిష్టతను వివరించడంతో అందుకు అంగీకరించిన వారి కుటుంబసభ్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి బ్రెయిన్ డెడ్ అయిన ఇద్దరి అవయవాలను ఉపయోగించి వరుసగా రెండు రోజుల్లో రెండు కాలేయ మార్పిడి శస్త్రచికిత్సలను కిమ్స్ శిఖర హాస్పిటల్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించారు. ఈ సర్జరీలో లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ అండ్ హెచ్ఓడి డాక్టర్ వేణుగోపాల్, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ డాక్టర్ విష్ణు ప్రసాద్, మెడికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ డాక్టర్ ప్రతాప్, అనస్థీయాలజీ డాక్టర్ కళ్యాణ్ రామ్, రేడియాలజీ డా. యామిని గారు, ఇంటర్వెన్షనల్ రేడియాలజీ డాక్టర్ వెంకట్ చౌదరి, ఓటి సిబ్బంది ఈ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలను విజయవంతం పూర్తిచేశారు. సర్జరీ అనంతరం రోగులు వారి ఆనందాన్ని తెలిపారు. ఈ సందర్భంగా సర్జరీలో పాల్గొన్న డాక్టర్ల బృందానికి, నర్సింగ్ సిబ్బందికి, హౌస్ కీపింగ్ సబ్బందికి, ట్రాన్సప్లాంట్ కో-ఆర్డినేటర్ ఎమ్ సురేష్ కుమార్ కు జీవన్ దాన్ ట్రస్ట్ వారికి హాస్పిటల్ మేనేజ్మెంట్ కిమ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ బొల్లినేని భాస్కర్ రావు, డైరెక్టర్ బొల్లినేని అద్విక్, యూనిట్ హెడ్ డాక్టర్ హరికుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వినోద్, డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ ప్రభ లకు తమ కృతజ్ఞతను తెలిపారు. యూనిటెడ్ డాక్టర్ హరికుమార్ మాట్లాడుతూ మరణాంతరం వారి అవయవాలను దానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి అమర్చటం ద్వారా వారికి మరల జీవించే అవకాశాన్ని కల్పించటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ప్రభుత్వం వారు జీవన్ దాన్ ట్రస్ట్ ద్వారా సమాజంలో అందరికి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, అవయవాలను ట్రాన్స్ ప్లాంటేషన్ రవణా చేయటానికి గ్రీన్ ఛానల్ ద్వారా గమ్యానికి తొందరగా చేరటానికి సహకరిస్తున్న పోలీస్ శాఖ, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి విరాళం అభినందనీయం




**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి విరాళం అందించటం అభినందనీయం అని పలువురు కొనియాడారు. అంకిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు తలకోల రాజశేఖరరెడ్డి, శ్రీలక్ష్మీ దంపతులు రూ. 1.5 లక్షల విరాళం అందించినారు. ఈ సందర్భంగా దాతలను ప్రధానోపాధ్యాయురాలు చావలి సరోజిని అభినందించారు. క్రమశిక్షణ, నిబద్ధత కలిగి ఉండటం వలన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవడం సులభమని కళాశాల ఇంచార్జి రామచంద్ర రావు పేర్కొన్నారు. ఇష్టమైన టార్గెట్ ను చేరుకోవాలంటే కచ్చితంగా కష్టపడాల్సిందేని రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ మున్నంగి సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దాతలను కమిటీ సభ్యులు దేవగిరి గంగాధర రెడ్డి. వజ్రాల వెంకటేశ్వర రెడ్డి ఘనంగా సత్కరించారు.

## ఉపాధికి ఎసరు... గాంధీజీ ఆశయాలకు తూట్లు

- కొత్త చట్టం పేరుతో కూలీల పొట్ట కొట్టొద్దు
- మహాత్మా గాంధీని మరోసారి హత్య చేస్తున్నారు: జిల్లా కౌలు రైతు సంఘం ఆగ్రహం
- మేడికొండూరులో రాష్ట్రపతికి వినతి పత్రం పంపిన కూలీలు

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ప్రభుత్వం తీసుకొచ్చిన వి.బి.జి రామ్‌జీ కూలీల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కూలీలు, రైతులు డిమాండ్ చేశారు. సోమవారం మేడికొండూరు మండల కేంద్రంతో పాటు ఎలవర్తిపాడు, సిరిపురం, జంగం గుంట్ల పాలెం, తురకపాలెం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఈ మేరకు తీర్మానం చేసి, రాష్ట్రపతికి వినతి పత్రాలను పంపారు. మేడికొండూరు గ్రామసభలో పాల్గొన్న జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై నిప్పులు చెరిగారు. "నాడు మహాత్మా గాంధీని గాడ్సే భౌతికంగా హత్య చేస్తే.. నేడు పాలకులు ఉపాధి చట్టాన్ని మార్చి గాంధీజీ ఆశయాలను మరోసారి హత్య చేస్తున్నారు," అని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టంలోని కఠిన ఆంక్షల వల్ల కూలీలు పనులకు రాలేని పరిస్థితి కల్పిస్తున్నారని, తద్వారా పథకాన్ని క్రమంగా ఎత్తివేసే కుట్ర జరుగుతోందని రామకృష్ణ ఆరోపించారు. కూలీలు రాకపోతే చట్టం రద్దవుతుందని, తద్వారా ఆ శాఖలోని ఉద్యోగులను కూడా తొలగించే ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. పాత చట్టాన్ని పునరుద్ధరించే వరకు రైతులు, కౌలు రైతులు, కూలీలు, వృత్తిదారులు ఐకమత్యంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటసుబ్బయ్య, జిలాని, ఆదంషఫి, మౌలాలి, పి.సురేష్, చల్లా రమణారెడ్డి, ఇంతియాజ్ వలి, కరిముల్లా, ఫాతిమును, సలీం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణీయంగా సాగిన ఫుల్ డ్రెస్సు రిహార్సల్స్

## ఏర్పాట్లు పరిశీలించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావులు







**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఫుల్ డ్రెస్సు రిహార్సల్స్ శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావులు పరిశీలించారు.. జంగారెడ్డి గూడెం ఏ ఎస్పీ, ఐ.పి.ఎస్ అధికారి ఆర్. సుస్మిత పరేడ్ కమాండర్ గా వ్యవహరించారు. భారత ఆర్మీ, ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సి.ఆర్.పి.ఎఫ్, పోలీసు సాయుధ దళాలు, ఆంధ్రప్రదేశ్ 16వ పోలీస్ బెటాలియన్, బాలురు, బాలికల విభాగాల ఎన్.సి.సి క్యాడెట్స్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థల విద్యార్థులు, రెడ్ క్రాస్ యువ దళం కంటింజెంట్స్ డ్రెస్ రిహార్సల్స్ ప్రదర్శించారు. స్పెషల్ పోలీస్ బ్రాస్ బాండ్, స్పెషల్ పోలీస్ – భారత ఆర్మీ మ్యూజిక్ బాండ్ లు అలరించాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖలు తమ అభివృద్ధిని తెలియజేసే ఆకర్షణీయ శకటాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఐ.జి రాజకుమారి, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బైబిల్ మిషన్ మహోత్సవములకు సర్వం సిద్ధం

## నేటి నుంచి 88వ మహోత్సవములు ప్రారంభం





**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** ఫాదర్ ఏం దేవదాస్ అయ్యగారికి, దేవుడు బయలు పరిచిన బైబిల్ మిషన్ 88వ మహోత్సవములకు సర్వం సిద్ధమైంది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట వేయబడిన విశాల పందిరిలో ఆది, సోమ, మంగళ మూడు రోజులపాటు దేవునికి మహిమ కరముగా జరిగే మహోత్సవములకు పూర్తి ఏర్పాట్లు చేపట్టినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె. శామ్యూల్ కిరణ్ తెలిపారు. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో వేయబడిన పందిరిలో ఎలాంటి భేదాభిప్రాయం లేకుండా భక్తులందరూ ఐక్యంగా ప్రార్థనలో ఏకీభవిస్తారని చెప్పారు. మూడు రోజులపాటు ఉచిత బస, నివాస, త్రాగునీరు, వాడుకనీరు ఏర్పాట్లు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. భక్తుల భద్రత ను దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీసులు, ప్రైవేటు భద్రత సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. వీరితోపాటు పలు కమిటీలు ఆయా పనులను పర్యవేక్షిస్తున్నారు అన్నారు. పారిశుధ్యం లో భాగంగా రోజువారి అవసరతలను తీర్చుకునేందుకు ప్రత్యేకంగా సదుపాయాలు స్థిరమైన మరుగుదొడ్లతో పాటు, పోర్టబుల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచారు. ప్రధాన కూడలి, సభ వేదికపై సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది. సీసీ కెమెరాలు ఫుటేజ్ ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా కొంతమంది వాలంటీర్లను ఏర్పాటు చేశారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్. జె. శామ్యూల్ కిరణ్, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు, సెక్రటరీ రెవరెండ్ కె. ప్రశాంత్ కుమార్, జాయింట్ సెక్రటరీలు రెవరెండ్ డి. సుధాకర్, రెవరెండ్ జె. ఆగమన రావు, రెవరెండ్ ఎం. రవి, గవర్నింగ్ బాడీ సభ్యులు సారధ్యంలో వివిధ కమిటీల కృషితో ఈ ఏడాది ఆధ్యాత్మిక క్రైస్తవ ఉత్సవాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. సభ స్థలానికి తరలి వచ్చిన భక్తులు. మహోత్సవాల ప్రాంగణానికి శనివారం సాయంత్రం భక్తులు తరలివచ్చారు. భక్తులను దృష్టిలో పెట్టుకొని శనివారం ప్రత్యేక ప్రార్థన సమావేశం జరిగింది. క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాల తో పాటు, క్రైస్తవ కీర్తనలు, మధుర సంగీతం, వాక్య ఉపదేశాలు కొనసాగాయి. పరిశుద్ధ ఆదివారం ఆరాధన మహోత్సవాల ప్రాంగణంలో కొనసాగుతుంది.

# ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాలు

## ఆహుతులను ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కళలు ప్రజాచైతన్యాన్ని పెంపొందిస్తాయని ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్ అన్నారు. ఎ.ఐ.కె.యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా విద్యార్థులకు అభ్యుదయ పాటలు, డాన్స్ పోటీలు 2/6 బ్రాడిపేటలోని యు.టి.ఎఫ్ కార్యాలయంలో రెండు రోజులపాటు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలను ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా వచ్చిన అనిల్ మాట్లాడుతూ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. లేబర్ కోడ్‌లను, వ్యవసాయ రంగంలో కొత్త చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్లకు యావత్ ప్రజల సొమ్మును తాకట్టుపెట్టే ప్రయత్నాలు చేస్తుందన్నారు. యువతకు ఉపాధి లేక అసాంఘిక చర్యలకు పాల్పడడానికి కారణాలు అవుతున్నాయి, మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల అశాంతికి కారణం అవుతుందన్నారు. ప్రజానాట్యమండలి పాటల ద్వారా ఆటల ద్వారా ప్రజలలో చైతన్యం తీసుకొచ్చి ప్రభుత్వాలను ప్రశ్నించే విధంగా చైతన్యం పెంపొందించడానికి నిరంతర కృషి సాగిస్ తోంది అని ఈ అఖిల భారత కిసాన్ సభా సమావేశాలు అటు రైతులనే కాకుండా యువతను చైతన్యం చేయడానికి అన్ని కాలేజీలలో స్కూల్లలో పాటల నాట్య పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశాల సందర్భంగా పెట్టిన పోటీలలో పాఠశాల సాయి నుండి కళాశాల స్థాయి విద్యార్థులు ఇప్పుడున్న సంస్కృతికి భిన్నంగా ప్రజా చైతన్యాన్ని కలిగించే పాటలు పాడు డాన్సులు చేయడం అభినందనియం అన్నారు. అదే విధంగా ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1 తేదీ వరకు శ్రీ వెంకటేశ్వర విజాన మందిరంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ, నాయకులు ఆర్.వి.రాఘవయ్య, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సమీర్, రైతు సంఘం జిల్లా నాయకురాలు భారతి, జె.వి.వి నాయకులు జి.వెంకట్రావు తదితరలు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలపై సబ్ స్టేషన్ సిబ్బందికి అవగాహన : సీఐ నాఫీజ్ భాష



**మాచర్ల మేజర్ న్యూస్ :** ట్రాన్స్‌ఫార్మర్‌ల దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. దొంగతనాలకు చెక్ పెట్టే దిశగా మాచర్ల రూరల్ సీఐ షేక్ నఫీస్ బాషా, నాగార్జున సాగర్ ఎస్ఐ డి అశోక్‌లు విజయపురి సౌత్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న షిఫ్ట్ ఆపరేటర్లు, సిబ్బందికి అవగాహన కల్పించారు. విద్యుత్ లైన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తుల కదలికలు, తరచూ ట్రిప్పింగ్ వంటి పరిస్థితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. పోలీసువిద్యుత్ శాఖల మధ్య సమన్వయం బలపడితేనే ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయవచ్చని సీఐ తెలిపారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణ ప్రజల బాధ్యత కూడా అని పేర్కొన్నారు. ఇలాంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని పోలీసులు వెల్లడించారు.

# సాల్మను కుటుంబానికి ఐ.టి వింగ్ 10,000 ఆర్థిక సహాయం



**మాచవరం మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో ఇటీవల రాజకీయ విభేదాలు వల్ల హత్యకు గురైన మందా సాల్మన్ కుటుంబానికి స్టేట్ ఐ.టీ వింగ్ సెక్రటరీ నంద్యాల రాజశేఖర్ రెడ్డి 10,000 ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. అందజేసిన రాజశేఖర్ రెడ్డి వెంట తిరుపతి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# వేమవరంలో పశు ఆరోగ్యం - శిబిరం



**మాచవరం మేజర్ న్యూస్ :** మాచవరం మండలం వేమవరం గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాచవరం మండలం వెటర్నరీ డాక్టర్ వెంకటేశ్వర్లు పశువులకు, మేకలు, గొర్రెలు, ఆవులు వచ్చే వ్యాధుల గురించి పాడి పరిశ్రమ రైతులకు అవగాహన కల్పించడమైనది. పశువుల ఆస్పటల్ దగ్గరకి వచ్చిన మేకలు గొర్రెలు మరియు పశువులు ఆవులకు టెస్ట్ చేసి మందుల వెటర్నరీ హాస్పిటల్ సిబ్బంది షేక్ రేష్మ (ఏ హెచ్ ఏ ), ఎం ఏడుకొండలు (ఏ హెచ్ ఏ) రైతులకు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచవరం మండలం జనసేన అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు,మాచవరం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి షేక్ సైదా టిడిపి నాయకుడు ఇప్పాల శ్రీనివాసరావు, గ్రామ రైతులు కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమంలో విజయవంతం చేయడమైనది.

# సస్యరక్షణతో కత్తెర పురుగు నివారణ

- క్రిమిసంహారక మందులను తగ్గించాలి
- ఆచార్య ఎన్ జి.రంగా వ్యవసాయ విశ్వవిదా లయ విస్తరణ సంచాలకులు డా.జి శివనారాయణ

**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్ జి.రంగా వ్యవసాయ విశ్వవిదాలయ విస్తరణ సంచాలకులు డా.జి శివనారాయణ పల్నాడు జిల్లా లోని ముప్పాళ్ళ, క్రోసూరు మండలాలలో ఏరువాక కేంద్రం, నరసరావు పేట శాస్త్రవేత్తలు వేసినటు వంటవివిధ క్షేత్ర ప్రదర్శలను, చిరు సంచలను పరిశీలించి రైతులకు తగు సూచనలు అందించారు. ముప్పాళ్ళ మండలంలోని నార్నెపాడు లో వేసిన మొక్కజొన్నలో కత్తిర పురుగు సమగ్ర యాజ మాన్య పద్ధతులపై క్షేత్ర ప్రదర్శను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల పంటను తీవ్రంగా నష్టపరిచే కత్తిర పురుగును కేవలం సస్యరక్షణ లో క్రిమి సంహారక మందుల పై ఆధార పడకుండా సమగ్ర సష్ట రక్షణలో భాగంగా విత్తనశుద్ధి, లింగాకర్షక బుట్టల వాడకం, వేపమందుల పిచికారి వంటి యాజమాన్య పద్ధతులను పాటిస్తూ చివరగా క్రిమి సంహారక మందులు వాడుకోవాల న్నారు. దీని వల్ల ఖర్చు తగ్గ డం తో పాటు అధిక దిగుబడి సాధిం వచ్చా రు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, అభ్యుదయరైతులు కిలారి రామారావు, రైతులు అలాగే ఏరు వ్యాకేంద్రం కోఆర్డినేటర్ డా. ఎం నాగేష్, ప్రధాన శాస్త్ర వేత్త (విస్తరణ) డా సత్య గోపాల్.



ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## టిడిపి జిల్లా అధ్యక్షుడు జాని సైదాని కలిసిన నాయకులు



**మాచవరం మేజర్ న్యూస్ :** ఈనెల 29న నరసరావుపేట లో SSN కాలేజీ నందు జరగనున్న తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గసభ్యుల ప్రమాణస్వీకా రోత్సవంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరుకావాలని టిడిపి జిల్లా అధ్యక్షులు షేక్ జానీ సైదా కోరారు. పిడుగురాళ్ల టిడిపి పార్టీ కార్యాలయంలో తురకపాలెం టిడిపి నాయకులు కలిసి టిడిపి జిల్లా అధ్యక్షుడు షేక్ జానీ సైదా కు అభినందనలు తెలిపారు. ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల తెలుగు యువత షేక్ అస్సాన్వలి, తు రకపాలెం మాజీ సర్పంచ్ షేక్.మా భూవలి, షేక్ నజీర్, షేక్ ఇబ్రహీం, డాక్టర్ షేక్ అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం రైల్వే స్టాపేజ్‌పై కేంద్రమంత్రి పెమ్మసాని 'సూపర్' భరోసా

### త్వరలోనే పల్నాడు ఎక్స్‌ప్రెస్ హల్చల్!

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నిరంతరం ప్రజల్లో ఉండే గౌరవ కేంద్రమంత్రివర్యులు, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు. సిరిపురం ప్రజల చిరకాల వాంఛ అయిన 'పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్' స్టాపేజ్‌పై ఆయన సానుకూలంగా స్పందించారు. మేడికొండూరులో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడియాల గణేష్ ఆధ్వర్యంలో పలువురు ప్రముఖులు కేంద్రమంత్రి పెమ్మసాని గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. సిరిపురం రైల్వే స్టేషన్‌లో పల్నాడు సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్‌ను నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. బలమైన సాక్ష్యాధారాలతో వినతి: కేవలం వినతిపత్రమే కాకుండా, ఈ సమస్య ప్రాధాన్యతను మంత్రిగారి దృష్టికి బలంగా తీసుకెళ్లారు. సిరిపురం సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో సేకరించిన భారీ సంతకాల పత్రాలు. సిరిపురం మరియు పరిసర గ్రామ పంచాయతీల ఏకగ్రీవ తీర్మానాలను కూడా మంత్రి కి అందజేశారు.

**మంత్రి పెమ్మసాని గారి "హైలైట్" రియాక్షన్ :**

వినతిపత్రాన్ని స్వీకరించిన వెంటనే మంత్రి పెమ్మసాని అత్యంత సానుకూలంగా స్పందించారు. ఈ సమస్యపై తనకు పూర్తి అవగాహన ఉందని, "ఇప్పటికే రైల్వే శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాశానని" చెప్పడం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. ప్రజల సౌకర్యార్థం ఈ స్టాపేజ్ కోసం రైల్వే శాఖతో మాట్లాడి, తిరిగి గట్టి ప్రయత్నాలు మొదలుపెడతామని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. కేంద్రమంత్రి స్థాయి వ్యక్తి ఒక చిన్న గ్రామం సమస్యపై ముందే స్పందించి లేఖ రాయడం, మళ్ళీ హామీ ఇవ్వడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం నాయకులు కడియాల గణేష్ బాబు, మర్రిపూడి రాంబాబు, కడియాల హనుమంతరావు, జంపని నరసింహారావు, కొప్పుల శరత్ మరియు సిరిపురం సేవా సమితి అధ్యక్షులు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ గంట సమయం పుస్తక పఠనానికి కేటాయించాలి : సర్పంచ్ నాగమణి

**మేడికొండూరు మేజర్ న్యూస్ :** మేడికొండూరు శాఖా గ్రంథాలయంలో గత వారం రోజులుగా జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ శ్రీమతి పి. నాగమణి, జడ్.పి.హెచ్ హైస్కూల్ హెచ్.ఎం కె. జయప్రద హాజరయ్యారు. సర్పంచ్ నాగమణి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం ఒక గంట సమయమైనా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. హెచ్.ఎం జయప్రద మాట్లాడుతూ.. బయట పుస్తకాలు కొనాలంటే ఖర్చుతో కూడుకున్న పని అని, కానీ గ్రంథాలయంలో ఎన్నో విలువైన పుస్తకాలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయాధికారి శ్రీమతి పి. సుధారాణి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేసవిలో విద్యార్థుల కోసం గ్రంథాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహిస్తామని, వాటిని విద్యార్థులు వినియోగించుకోవాలని తెలిపారు. వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గ్రామ పెద్దలకు, విద్యార్థులకు, అతిథులకు గ్రంథాలయాధికారి పి. సుధారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## బాలికల విద్య పట్ల అందరూ శ్రద్ధ పెట్టాలి : డిఆర్ఓ షేక్ ఖాజావలి






**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం ను, బాల్య వివాహ ముక్తిభారత్ రెండవ విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎస్ ఆర్ శంకరన్ ఐఏఎస్ సమావేశ మందిరం, గుంటూరు నందు, వివిధ మతాలకు సంబంధించిన మతాధికారులకు బాల్య వివాహ నిరోధమునకు సంబంధించి అవగాహన సదస్సును నిర్వహించడమైనది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సమావే శమునకు ముఖ్యఅతిథిగా షేక్ ఖాజావలి డిఆర్ఓ గుంటూరు వారు మాట్లాడుతూ బాలికల విద్య పట్ల అందరూ శ్రద్ధ పెట్టాలని, మన జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, దీనికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని, బాల్య వివాహాలు జరిగినచో సంబంధిత వ్యక్తులందరిపై చర్య తీసుకుంటారని తెలిపారు. పి పి జి ప్రసూన,జిల్లా మహిళ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి వారు మాట్లాడుతూ 181, 1098 టోల్ ఫ్రీ నెంబర్స్ ప్రతి ఒక్కరూ వినియోగించుకో వాలని, మహిళాభివృద్ధి, సంక్షేమ శాఖ, బాలలు, స్త్రీల రక్షణకు కట్టుబడిందని, ఆడపిల్లలకు 18 సంవత్సరములు మగ పిల్లవానికి 21 సంవత్సరములు నిండకుండా వివాహము చేయరాదని, వారి విద్యకు నైపుణ్యాభివృద్ధికి కృషిచేసి వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దటములో, మాతాధికారులు ప్రముఖ పాత్ర వహిస్తారని, ప్రతి మతాధికారి కృషి చేసినట్లయితే మన జిల్లాను బాల్యవివాహ రహిత జిల్లాగా అభివృద్ధి చేసుకొనవచ్చునని తెలిపారు. జి ఏ ప్రమీల చైర్పర్సన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తే బాల్యవివాహాలు తగ్గుతాయని, జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా బాలిక అందరికీ శుభాకాంక్షలు తెలిపినారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని. ప్రతి బాలిక కూడా స్వయం సాధికారత లక్ష్యంగా కృషి చేయాలని తెలిపినారు. కే వీరాంజనే యులు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారు మాట్లాడుతూ తమ శాఖ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ తో కలిసి పనిచేస్తుందని కలిసి అవగాహన సదస్సులు నిర్వహిద్దామని తెలిపినారు. జె పార్థసారథి, జిల్లా మైనారిటీ ఆఫీసర్ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాలికల అభివృద్ధి దిశగా కృషి చేయాలని దీనివలన సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపినారు. వెంకట కృష్ణయ్య డిప్యూటీ కమిషనర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు మాట్లాడుతూ సమాజాన్ని బాల్యవివాహ రహిత సమాజముగా తీర్చిదిద్దాలని తెలిపినారు. రొంపిచర్ల శేషు కుమార్ పౌరోహితుల వారు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు తమ అందరము కృషి చేస్తామని మరియు బాల్యవివాహాల దుష్ప్రభావాల గురించి మాట్లాడారు. హఫీస్ మహమ్మద్ రిజ్వాన్ మాట్లాడుతూ ప్రతి వివాహమును రిజిస్టర్ చేసి, ఆన్లైన్ చేయవలెనని దీనివలన బాల్య వివాహాలు తగ్గుముఖం పడతాయని సూచించారు. బీ. రవి ప్రకాష్ మాట్లాడుతూ ఏ మాతాచార్యులైన కానీ ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను ఖండించాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఫ్రాన్సిస్ తంబి ప్రాజెక్ట్ డైరెక్టర్ క్రాఫ్ట్ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పనిచేయాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కె.వి నారాయణ ఐటిసి బంగారు భవిష్యత్తు వారు మాట్లాడుతూ వారి సంస్థ సి ఎస్ ఆర్ కింద బాలికల అభ్యున్నతికి పాల్పడుతుందని వివరించారు. జాతీయ బాలికా దినోత్సవం 2026 ను పురస్కరించుకొని హాస్టల్ పిల్లలకు వక్తృత్వ పోటీలు, పాటల పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, వారికి బహుమతులు అందజేయడం జరిగింది. బాల్యవివాహాల వ్యతిరేకంగా సభికులందరూ ప్రతిజ్ఞ చేశారు. జాతీయగీతాలాపన ఈ కార్యక్రమం ముగిసినది. ఈ కార్యక్రమునకు, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య సిబ్బంది, విద్యా సంస్థల నుండి బాలికలు, జిల్లా అధికారులు, ఫినిష్ సొసైటీ – ఐ టి సి బంగారు భవిష్యత్తు సిబ్బంది, క్రాఫ్ట్ ఎన్జీవో సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నియమితులైన షేక్ జానీసైదా



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయమునకు విచ్చేశారు. ఈనెల 26 వ తేదీ న సాయంత్రం నాలుగు గంటలకు నరసరావుపేట.ఎస్. ఎస్. ఎన్ కాలేజ్ ఆవరణలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గురజాల నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ, కూటమి నాయకులు అధిక సంఖ్యలో విచ్చేసి ఆశీర్వదించి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య మైనార్టీ వర్గానికి చెందిన తనను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ బాబు, నన్ను పలనాడు జిల్లా అధ్యక్షులుగా నియమించి నాపై ఎంతో గురుతర బాధ్యతను పెట్టినందుకు వారికి, తెలుగుదేశం పార్టీకి,ఎంతో రుణపడి ఉన్నానని, గౌరవ గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు, ఏడు నియోజకవర్గాల శాసనసభ్యులు కూడా నన్ను ఆశీర్వదించటం జరిగింది. వారి ఆదేశాల మేరకే ఈరోజు గురజాల నియోజవర్గంలోని పిడుగురాళ్ల పట్టణానికి దాచేపల్లి పట్టణానికి రావడం జరిగిందని ఇక్కడ మీ అందరి ఆదరణ చూసి యరపతినేని శ్రీనివాసరావు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సోదరులను ఎంతగా ప్రేమిస్తున్నారో, సామాజికంగా రాజకీయంగా వారికి ఎంతటి ప్రాముఖ్యతను ఇస్తున్నారో అర్థమవుతుంది. ఈరోజు ఇక్కడ సోదరులందరూ నన్ను ఆత్మీయంగా ఆహ్వానించి నా పట్ల చూపిన ఆదరణను మరిచిపోలేను అదేవిధంగా 29వ తారీకు నరసరావుపేటలో జరుగు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి కూడా అందరూ అధిక సంఖ్యలో వచ్చి ఆశీర్వదించమని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, మాచవరం మండల పార్టీ కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ బాబావలి పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి పలనాడు జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ అమీర్ అలీ, పార్టీ సీనియర్ నాయకులు వడ్డవల్లి సర్వేశ్వరరావు, వడ్డవల్లి సాంబశివరావు, మహిళా మణులు తదితరులు అధిక పాల్గొని ఘనంగా సత్కరించారు.

## పేద వర్గాలకు ఆదాయ వనరుగా పాడి పరిశ్రమ

– పశుపు పోషణకు శాస్త్రీయ అవగాహనకే వైద్య శిబిరాల నిర్వహణ

– శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** పేదవర్గాలకు పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారంగా, ఆదాయ వనరుగా మారిందని, రాష్ట్రంలో దాదాపు 25 లక్షల కుటుంబాలు పశు సంవర్ధనపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మండలంలోని చాగంటి వారి పాలెం గ్రామంలో జరిగిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అన్న మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2025 సంవత్సరంలో పశువుల ఆరోగ్య రక్షణ, ఉత్పాదకత పెంపు, వ్యాధుల నియంత్రణ, పశుపోషణ ఖర్చుల తగ్గింపు మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన పెంచే లక్ష్యంతో రాష్ట్రంలోని గ్రామాలలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని తెలిపారు. ఈ ఏడాది అన్ని గ్రామాలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిబిరాలలో ముఖ్యంగా పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధులకు చికిత్స, నట్టల



నివారణ మందుల పంపిణీ (గొర్రెలు, మేకలకు సంవత్సరానికి 4 సార్లు, పెద్ద పశువులకు 2 సార్లు), వ్యాధి నిరోధక టీకాలు, పశువ్యాధుల నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ పశు యాజమాన్యంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది శిబిరాలను నిర్వహించి, పశుపోషకులకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు,,వైద్యాధికారులు తదితరులున్నారు.

# జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా..

## - లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో
## - న్యాయ విజ్ఞాన సదస్సు

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పిడుగురాళ్ళ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు పై గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యములోజాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా పిడుగురాళ్ళ పట్టణంలో వివేకానంద పబ్లిక్ స్కూల్ నందు న్యాయ అవగాహనా సదస్సు జనవరి 24న జరిగింది. ఈ కార్యక్రమంలో బాల్య వివాహాలు, చిన్న వయసులోనే గర్భధారణ, దాని దుష్ప్రభావాలు పైన్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు న్యాయమూర్తి టి. ప్రవళిక మాట్లాడుతూ.. విద్యార్థులకు వారి ఆశయాలు నెరవేరాలంటే తమ చదువులను పదవ తరగతి తోనే ఆపకుండా, బాల్యవివాహాలకు గురికాకుండా వున్నపుడే విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళతారని తెలియజేసారు. బాల్య వివాహం చేసిన వారెవరైనా నేరస్థులేనని, తల్లిదండ్రులు, సంరక్షకులు, పురోహితులు, బాల్య వివాహానికి అనుమతించిన కులపెద్దలందరూ నేరస్థులేనని తెలియజేసారు. ఈ నేరస్థులకు రెండేళ్ల వరకు కారాగార శిక్ష పడవచ్చు, లక్షరూపాయల వరకు జరిమానా విధించవచ్చునని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె కుమారస్వామి మాట్లాడుతూ.. విద్యార్థులకు మీస్నేహితులు ఎవరికైనా బాల్య విహహం జరుగుతుందని మీకు తెలిస్తే, ఉపాధ్యాయులకు కానీ, మీ తల్లితండ్రుల ద్వారా పోలీసు వారికీ తెలియచేయాలని చెప్పినారు. వివేకానంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ఎ రామకృష్ణ మాట్లాడుతు ఈ రోజు మా పాఠశాలకి వచ్చి పిల్లలకు అమూల్యమైన సలహాలను ఇచ్చిన గౌరవ న్యామమూర్తి కి, న్యాయవాదులకు, పోలీస్ వారికీ ధన్యవాదములు తెలిపినారు. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది షేక్ మౌలాలి, బార్ అస్సోసియేషన్ న్యాయవాదులు ఎం శ్రీనివాసరావు, కె ఏడుకొండలు, ఎమ్ లోకేశ్వరి, పల్లవి, ప్యానెల్ న్యాయవాదులు పి మాణిక్యం, జి రమేష్, ఎన్ ప్రశాంత్ కుమార్ నాయక్, పారా లీగల్ వాలంటీర్లు పి నవ్య, వి. రామకృష్ణ, వడ్లమూడి నాగార్జున, పిడుగురాళ్ళ పట్టణ అసిస్టెంట్ సబన్స్పెక్టర్ పి హనుమంతరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి ప్రవళిక కృతజ్ఞతలు తెలియజేశారు.



# పిడుగురాళ్ల ఐ. ఎం. ఏ.కు రీజినల్ అకాడమిక్ కాన్ఫరెన్స్ నిర్వహణ బాధ్యత




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ. ఎం. ఏ ) పిడుగురాల బ్రాంచ్ గత సంవత్సరం కాలంగా నిర్వహిస్తున్న నిరంతర, క్రమబద్ధమైన వైద్య విద్య కార్యక్రమాలను గుర్తించిన ఐ. ఎం. ఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ, ఏపీ మెడికల్ కౌన్సిల్ సంయుక్తంగా నిర్వహించే జోన్2రీజినల్ అకాడమిక్ కాన్ఫరెన్స్ నిర్వహణ బాధ్యతను పిడుగురాళ్ల ఐ. ఎం. ఏ. కి అప్పగించాయి. ఈ రీజినల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌ను మార్చి 29, 2026న పిడుగురాళ్ల వల్లెల గార్డెన్స్‌లో నిర్వహించేందుకు ఐ. ఎం. ఏ. పిడుగురాళ్ల ఎగ్జిక్యూటివ్ బాడీ నిర్ణయం తీసుకుంది. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యనిర్వాహక కమిటీ ఏర్పాటు చేయుటకై జనవరి 23వ తేదీ రాత్రి 8 గంటలకు పిడుగురాళ్ల ఐ. ఎం. ఏ. హాల్‌లో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ దులిపాళ్ల భరత్ కుమార్, డాక్టర్ ఆల సాంబశివరావు ని ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా ప్రతిపాదించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ రీజినల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌కు డాక్టర్ దులిపాళ్ల భరత్ కుమార్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా వ్యవహరించనున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఐ. ఎం. ఏ.రాష్ట్ర శాఖ ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ గార్లపాటి నందకిషోర్ హాజరయ్యారు. ఆయన మొదటిసారిగా పిడుగురాళ్ల ఐ. ఎం. ఏ.శాఖను సందర్శించిన సందర్భంగా ఘనంగా సన్మానించారు. పిడుగురాళ్ల ఐ. ఎం. ఏ.చేపట్టిన కార్యక్రమాలు, అధ్యక్షులు భరత్ కుమార్ కు లభించిన జాతీయ అవార్డును ప్రస్థావిస్తూ, ఈ రీజినల్ అకాడమిక్ కాన్ఫరెన్స్‌ను విజయవంతంగా నిర్వహిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తదుపరి మణిపాల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరంతర వైద్య విద్యా ( సి యమ్ ఈ ) కార్యక్రమం నిర్వహించారు. ఇందులో డాక్టర్ జి. ఉదయ్ కిరణ్ శ్వాసకోశ వ్యాధులు, వాటి నివారణ, చికిత్సలపై వివరించగా, కార్డియాలజిస్ట్ డాక్టర్ డి సమరసింహారెడ్డి, గుండెపోటును తక్షణమే గుర్తించే విధానం, అవసరమైన సమయంలో కార్డియాలజిస్ట్‌కు రిఫర్ చేయాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. యూరాలజిస్ట్ డాక్టర్ జి. రవిశంకర్ మూత్రవ్యవస్థ సంబంధిత సమస్యలు, ఆధునిక రోబోటిక్ శస్త్రచికిత్సల గురించి వివరించారు. ఈ కార్యక్రమం రాత్రి 10:30 గంటలకు ముగిసింది. ఈ సమావేశానికి ఐ. ఎం. ఏ.పిడుగురాళ్ల అధ్యక్షుడు డాక్టర్ దులిపాళ్ల భరత్ కుమార్ అధ్యక్షత వహించగా, కార్యదర్శి డాక్టర్ రాంప్రసాద్, ఖజానాదరు డాక్టర్ సాంబశివరావు తో పాటు పట్టణంలోని ప్రముఖ వైద్యులు కలిపి నలభై మందికి పైగా వైద్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన సభ్యులందరికీ డాక్టర్ ధూళిపాళ్ళ భరత్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# శకటాల తయారీ ప్రక్రియను తనిఖీ చేసిన సంచాలకులు



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి గణతంత్ర వేడుకలలో వివిధ శాఖలు ప్రదర్శించనున్న శకటాల తయారీ ప్రక్రియను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ శనివారం తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా శాఖలు తమ శకటాల రూపకల్పన చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాల వివరాల్లోకి వెళితే వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం (జీరో పావర్టీ) ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ప్ (సెర్ప్) శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి (పోపులేషన్ మానేజ్మెంట్, హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్) ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి (స్కిలింగ్, ఎంప్లాయిమెంట్) ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత (వాటర్ సెక్యూరిటీ) ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికత (ఫార్మర్ అగ్రీ టెక్) తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ (గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్) అంశంతో మౌలిక వసతులు, పెట్టుబడులు, సముద్ర, వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) శక్తి, ఇంధనం (కాస్ట్ ఆప్టిమిజషన్ ఎనర్జీ, ఫ్యూయల్) ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత (ప్రోడక్ట్ పర్ఫెక్షన్), చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ లు, స్వచ్ఛ ఆంధ్ర (స్వచ్ఛ ఆంధ్ర) పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ లు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత - (డీప్ టెక్ ఆల్ వాక్స్ అఫ్ లైఫ్) ఇతివృత్తంతో ఆర్టీజీఎస్ శాఖల శకటాలను రూపొందిస్తున్నారు.

# సిరిపురంలో మానవత పరిమళం: వలస కార్మికులకు అండగా నిలిచిన టీడీపీ శ్రేణులు!

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వలస కార్మికులకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆపన్నహస్తం అందించారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో నివసిస్తున్న 35 వలస కార్మికుల కుటుంబాల కష్టాలను తెలుసుకుని, వారికి తక్షణమే అండగా నిలబడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, తాడికొండ నియోజకవర్గ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. వారి ఆదేశాల మేరకు, శనివారం సిరిపురంలో ప్రత్యేక సహాయ కార్యక్రమం చేపట్టారు. కష్టకాలంలో ఉన్న ఆ కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు, 1 కిలో ఉల్లిపాయలు, 1 కిలో బంగాళాదుంపలు, 1 కిలో ఆయిల్ ప్యాకెట్, మరియు 1 కిలో పంచదారతో కూడిన నిత్యవసర సరుకుల ప్యాకేజీని అందజేశారు. ఈ కార్యక్రమంలో వరగాని పీఏసీఎస్ ఛైర్మన్ కడియాల గణేష్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రిపూడి రాంబాబు, జంపని నరసింహారావు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొని, తమ ఉదారతను చాటుకున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ, ఆపద సమయంలో వలస కార్మికులకు అండగా నిలవడం పట్ల స్థానికుల నుండి ప్రశంసలు వ్యక్తమయ్యాయి.

# బాలనేస్తాలకు భరోసా: మేడికొండూరులో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

## - చట్టాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** బాలల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా మేడికొండూరు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ వేదికగా మంగళవారం ప్రత్యేక అవగాహనా కార్యక్రమం జరిగింది. బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా 'దళిత బహుజన రిసోర్సెస్ సెంటర్' ఆధ్వర్యంలో, కూరపాటి నిర్మల అధ్యక్షతన జరిగిన ఈ సదస్సు విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపింది. చట్టాలే రక్షణ కవచాలు: ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సచివాలయం-1 మరియు 2 మహిళా పోలీసులు విజయ, సుందరి గార్లు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. బాలలకు రక్షణ కల్పించే చట్టాల గురించి వివరిస్తూ, వాటిని ఎలా వినియోగించుకోవాలో సోదాహరణంగా వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యం - ఆనందమే బాల్యం: కార్యక్రమ నిర్వాహకులు, డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ కూరపాటి నిర్మల మాట్లాడుతూ.. బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ వంటి సాంఘిక దురాచారాలను రూపుమాపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లలు హింసకు, దోపిడీకి గురికాకుండా, ఆరోగ్యంగా ఎదిగి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలన్నదే ఈ చట్టాల ప్రధాన ఉద్దేశమని ఆమె తెలియజేశారు. సుమారు 300 మంది విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పిల్లలకు వారి హక్కులపై పూర్తి స్థాయి అవగాహన కల్పించిన నిర్వాహకులను పలువురు అభినందించారు.

# మార్చి 14న జాతీయ లోక్ అదాలత్



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు మార్చి 14న (రెండవ శనివారం) మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ళ వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవల్లిక నేడొక ప్రకటనలో తెలియజేసినారు. కావున పిడుగురాళ్ళ కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు (ముందస్తువాజ్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. మార్చి 14 (రెండవ శనివారం) న జరగబోయే జాతీయలోక్ అదాలత్ కు సంబంధించి పిడుగురాళ్ళ, మాచవరం, పిడుగురాళ్ళ ఎక్సైజ్ పోలీసు అధికారులు, శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, శ్రీరామ్ చిట్స్, కపిల్ చిట్స్ అధికారులతో సమీక్షా సమావేశము నిర్వహించడం జరిగినది. ఈసమావేశంలో చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవల్లిక మాట్లాడుతూ.. సమావేశంలో పాల్గొనిన అధికారులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుటకు కృషి చేయవలసిందిగా కోరినారు.

# గురు రత్న అవార్డుకు కరాలపాడు వాసి ఎంపిక



**పిడుగురాళ్ల , మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్-తెలంగాణ గురురత్న అవార్డు 2026 కు పిడుగురాళ్ల మండలం కరాలపాడు కు చెందిన ప్రముఖ విద్యావేత్త బిసి పోగు వేమయ్య ఎంపికయ్యారు. ఆయన రాయలసీమ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో రీసెర్చ్ స్కాలర్గా పనిచేస్తున్నారు. డాక్టర్ జె రామచంద్రన్ మారి టైం ఫౌండేషన్, ఆమె యూనివర్సిటీ చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ అవార్డులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో విద్యారంగానికి విశేష సేవలు అందించిన ఉపాధ్యాయులను గౌరవించేందుకు అందజేస్తున్నారు. విద్యా బోధన, పరిశోధన, ఉపాధ్యాయ శిక్షణలో మన దేశంతో పాటు విదేశాలు (మాల్దీవుస్, సౌదీ అరేబియా, దుబాయ్, ఉజెబ్ కిస్తాన్,) లో వేమయ్య చేసిన కృషికి ఈ గౌరవం లభించింది. అవార్డు ప్రధానోత్సవం ఈనెల 25న చెన్నైలోనే యూనివర్సిటీలో శ్రీ జానకి రామన్ ఆధ్వర్యంలో జరగనుంది అని, ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ వ్యవస్థాపకులు, చాన్సలర్ డాక్టర్ జై రామచంద్రన్ ముఖ్యఅతిథిగా హాజరై అవార్డు ప్రధానోత్సవం చేయనున్నారు. ఈ సందర్భంగా వేమయ్యకు అవార్డు రావడం పలువురు అభినందించారు. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## సురక్షిత ప్రయాణం.. గమ్యం సుగమం: పేరిచర్ల జంక్షన్‌లో విద్యార్థుల మానవహారం

- యూనివర్సల్ కాలేజీ విద్యార్థుల భారీ వాకథాన్
- హెల్మెట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి
- రహదారి భద్రతా మాసోత్సవాల్లో వాహనదారులకు అవగాహన

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణే లక్ష్యంగా, రహదారి భద్రతే ధ్యేయంగా యూనివర్సల్ కాలేజీ విద్యార్థులు కదంతొక్కారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు - 2026 సందర్భంగా శనివారం యూనివర్సల్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో భారీ వాకథాన్ నిర్వహించారు. యూనివర్సల్ కాలేజీ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ పేరిచర్ల జంక్షన్ వరకు ఉత్సాహంగా సాగింది. అక్కడ విద్యార్థులు, అధ్యాపకులు కలిసి భారీ మానవహారంగా ఏర్పడి వాహనదారుల్లో చైతన్యం నింపారు. ప్లకార్డులు చేబూని నినాదాలు చేశారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా హెల్మెట్ ధరించాలి. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం మృత్యువును ఆహ్వానించడమే. అతివేగం, రాష్ డ్రైవింగ్ ప్రమాదకరమని, నెమ్మదిగా వెళ్లే సురక్షితంగా గమ్యం చేరాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. కోటిరెడ్డి మాట్లాడుతూ.. రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై పట్టు సాధించాలన్నారు. వాహనదారులకు నిబంధనలు వివరిస్తూ, బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులు వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రవాణా శాఖ అధికారులు కె. మల్లేశ్వరి, జి. సౌజన్య, ఏ. ఉషా కిరణ్, మేడికొండూరు పోలీస్ సిబ్బంది, యూనివర్సల్ కాలేజీ ట్రాన్స్ పోర్ట్ ఇన్చార్జి రత్నం మరియు ఇతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ ఆదాయం పెంపుకు ఆలోచనలు చేయండి..! త్వరలో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం..!



**దుర్గి మేజర్ న్యూస్:** మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని పెంచేలా నూతన కమిటీ సభ్యులు వినూత్న ఆలోచనలు చేయాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కోరారు. శనివారం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ సభ్యుల సాధారణ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని, కమిటీ డైరెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. అన్ని రకాల రైతు ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలను దుర్గి మార్కెట్ యార్డ్ లో ప్రారంభించేలా అధికారులు, కమిటీ డైరెక్టర్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆనాడు రైతులకు మేలు చేయాలని ఇక్కడ మిర్చి యార్డు నిర్మాణం జరిపితే, ఐదేళ్లు యాడును నిరుపయోగంగా మార్చారని వైసీపీ పాలనపై ఆయన మండిపడ్డారు. రైతు ఉత్పత్తుల కొనుగోళ్ల తోపాటు రైతులకు యంత్రాలను కూడా అందించే దిశగా అడుగులు పడాలని ఆయన కోరారు. అనంతరం చైర్మన్ లింగా బ్రహ్మయ్య, వైస్ చైర్మన్ సత్యనారాయణ, డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోధనలో 'కృత్రిమ మేధ' కీలకం యూనివర్సల్ కాలేజీలో ఏఐపై ప్రత్యేక శిక్షణ

- యన్.ఐ.టి.టి.టి.ఆర్ కోల్‌కతా సహకారంతో వారం రోజుల పాటు అధ్యాపకులకు భారీ వర్క్‌షాప్ ప్రారంభం.

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యా బోధనలోనూ మార్పులు అవసరమని గుర్తిస్తూ, స్థానిక యూనివర్సల్ ఇంజనీరింగ్ కళాశాల మరో ముందడుగు వేసింది. కళాశాల ఐ.క్యూ.ఏ.సి మరియు ఆర్&డి విభాగం ఆధ్వర్యంలో, ప్రతిష్టాత్మక యన్.ఐ.టి.టి.టి.ఆర్ కోల్‌కతా సహకారంతో వారం రోజుల పాటు జరిగే ఫాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. బోధన మరియు పరిశోధనలో కృత్రిమ మేధ ఆధారిత విధానాలు అనే అంశంపై నవంబర్ 24 నుండి 29 వరకు ఈ శిక్షణా తరగతులు జరగనున్నాయని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. కోటిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా విచ్చేసిన యన్.ఐ.టి.టి.టి.ఆర్ కోల్‌కతా ప్రొఫెసర్ డా. కె. వెంకట రావు మాట్లాడుతూ.. సాంకేతిక విద్యలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర రోజురోజుకూ పెరుగుతోందని, అధ్యాపకులు ఈ నూతన విధానాలను అలవర్చుకోవడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగ్గా బోధించవచ్చని సూచించారు. ప్రారంభోత్సవంలో కళాశాల సెక్రటరీ & కరెస్పాండంట్ ఫాదర్ డా. రెవ. పి. బాలస్వామి, డిప్లొమా ప్రిన్సిపాల్, డీన్ ఆఫ్ అకడెమిక్స్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు. కేవలం యూనివర్సల్ కళాశాల అధ్యాపకులే కాకుండా, వివిధ ఇతర కళాశాలల నుండి కూడా అధ్యాపకులు ఈ శిక్షణలో పాల్గొనడం విశేషం.

## తొలిసారి రాజధానిలో 77 వ గణతంత్ర దినోత్సవాలకు సర్వం సిద్ధం

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అమరావతి రాజధాని పరిధి విశాల విస్తీర్ణంలో సువిశాలంగా, సుందరంగా అభివృద్ధి చేసిన కోర్ క్యాపిటల్ ఏరియాలో తొలిసారిగా ఆహ్లాదకర వాతావరణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పచ్చదనం, విశాల ప్రాంగణాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో ఆ ప్రాంతం వేడుకలకు మరింత శోభనిచ్చి, పాల్గొన్న వారందరికీ మరిచిపోలేని అనుభూతిని కలిగించనుంది. 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26 సోమవారం ఉదయం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, అతిథిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, గౌరవ హైకోర్టు న్యాయాధిపతులు, రాజధానికి భూములిచ్చిన రైతులు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్ ను ఘనంగా నిర్వహించారు. పరేడ్ రిహార్సల్ కు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు హాజరై పరేడ్ ను పరిశీలించారు. జంగారెడ్డి గూడెం ఏఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఇండియన్ ఆర్మీ నాయిబ్ సుబేదార్ ఎల్.కే. ప్రసాద్, కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ జీవీ రామి రెడ్డి, సీఆర్పీఎఫ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ చెన్వీర్ గౌడ, కేరళ ఆర్మ్ డ్ పోలీస్ సీవీ జన్ సాన్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు ఎస్వీ రమణ, ఏపీ బ్రాస్ బాండ్ లో ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ కు చెందిన టీవీ. రమణ, ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కు చెందిన ఎస్. శ్రీనివాసులు, ఇండియన్ ఆర్మీ పైప్ బాండ్ కు సుబేదార్ మొహంతీ, జీవీ సుబ్బారావు, ఎన్.సీ.సీ. బాయ్స్ కు జయంత్ వర్లోత్, ఎన్.సీ.సీ. గర్ల్స్ కు రేవతి, ఏపీ సోషల్ వెల్ఫేర్ కు కే. సునీత్ కుమార్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఏపీ మోడల్ స్కూల్, పాణ్యం కు చెందిన వై. ఇషాక్ రాజు, యూత్ రెడ్ క్రాస్ కు పి. సాయి రోహిత్ లు కమాండర్ లుగా వ్యవహరించారు. వివిధ కంటింజెంట్స్ పరేడ్ లో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ కవాతు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాలను ప్రదర్శించారు.. వీటిలో వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం (జీరో పావర్టీ) ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ప్ (సెర్ప్) శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి (పోపులేషన్ మానేజ్మెంట్, హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్) ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి (స్కిలింగ్, ఎంప్లాయిమెంట్) ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత (వాటర్ సెక్యూరిటీ) ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికత (ఫార్మర్ అగ్రీ టెక్) తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ (గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్) అంశంతో మౌలిక వసతులు, పెట్టుబడులు, సముద్ర, వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) శక్తి, ఇంధనం (కాస్ట్ ఆప్టిమిజషన్ ఎనర్జీ, ఫ్యూయల్) ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత (ప్రోడక్ట్ పర్ఫెక్షన్), చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ లు, స్వచ్ఛ ఆంధ్ర (స్వచ్ఛ ఆంధ్ర) పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ లు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత - ఇతివృత్తంతో ఆర్టీజీఎస్ శాఖల శకటాలను రూపొందించారు. పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద ఇంటికీ 'ఉజ్వల' వెలుగులు: గ్యాస్ వాహనాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించండి

- మేడికొండూరు అధికారులకు బీజేపీ నాయకుల వినతి
- అర్హులైన ప్రతి కుటుంబానికి పథకం అందేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి

మేడికొండూరు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రధానమంత్రి ఉజ్వల యోజన' పథకం ఫలాలను మండలంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి చేర్చాలని కోరుతూ బీజేపీ నాయకులు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు మేడికొండూరు తహసీల్దార్ కె. డేవిడ్ ప్రభాకర్ మరియు ఎంపీడీవో రాఘవరావులను బీజేపీ మండల అధ్యక్షులు ఎస్కే భాష ఆధ్వర్యంలో కలిసి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు క్షేత్రస్థాయిలో ఈ పథకం మరింత మందికి చేరువ కావాల్సి ఉందన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలో తిరిగే గ్యాస్ డెలివరీ వాహనాలకు మైకులు ఏర్పాటు చేసి, వాటి ద్వారా పథకం వివరాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఇలా చేయడం వల్ల నిరక్షరాస్యులకు, మారుమూల గ్రామాల ప్రజలకు పథకంపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా రోషి రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేరేచర్ల సెంటర్‌లో రోడ్డు ప్రమాదం గుంటూరు వాసికి తీవ్ర గాయాలు

**మేడికొండూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పేరేచర్ల కూడలిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శనివారం గుంటూరుకు చెందిన మంద ఏసుదాసు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఏసుదాసు సత్తెనపల్లిలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై గుంటూరు వైపు వస్తున్నారు. ఆయన పేరేచర్ల సెంటర్‌ను దాటుతుండగా, పలకలూరు మార్గం నుండి పేరేచర్ల వైపు వస్తున్న లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం దెబ్బతినగా, ఏసుదాసు కిందపడి తీవ్ర గాయాలపాలయ్యారు. రద్దీగా ఉండే పేరేచర్ల కూడలిలో ఈ ప్రమాదం జరగడంతో కాసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. స్థానికులు, పోలీసులు వెంటనే స్పందించి బాధితుడికి సహాయక చర్యలు అందించారు.

## ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలిలోని కబేళా వంతెన వద్ద శనివారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలపాలయ్యారు . పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తెనాలి వైకుంఠపురం పోతురాజు కాలనీకి చెందిన అన్నం సాంబయ తోపుడు బండిపై బట్టల వ్యాపారం చేస్తుంటాడు. మధ్యాహ్నం బండిని నడుపుకుంటూ తెనాలిచందోల రహదారి వెంట వెళుతుండగా కబేళా వంతెన సమీపంలో వెనుక నుండి వచ్చిన వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. ఆటోలో ప్రయాణిస్తున్న బాపట్ల జిల్లా చుండూరు మండలం మండూరుకు చెందిన యరమాల సుహాసిని(50) ఆటోలో నుండి పడి తీవ్రంగా గాయపడింది. క్షతగాత్రులను తెనాలి వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సుహాసిని మతి చెందింది. ఆటో డ్రైవర్‌ను చుండూరు మండలం ఆలపాడుకు చెందిన రాజేష్‌గా గుర్తించారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛ గుంటూరు నిర్మాణానికి ప్రతిజ్ఞ

- గుంటూరు నగర అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం
- నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరాన్ని స్వచ్ఛ గుంటూరుగా తీర్చి దిద్దటానికి నగర ప్రజలు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పివికె నాయుడు మార్కెట్ పరిసర ప్రాంతాల మాస్ క్లీనింగ్, శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ఎదురు గల టాయ్ లెట్స్ ను నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తో కలిసి మేయర్ పరిశీలించి తదుపరి విజ్ఞాన మందిరం వద్ద అధికారులు సిబ్బంది చే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా క్లీన్ అండ్ గ్రీన్ చేయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో చిన్న పల్లెటూరు నుండి పెద్ద నగరంలో ఉండే ప్రజలు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలనే ఉద్దేశ్యంతో సి.యం ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నా రన్నారు. నగర ప్రజలకు పారిశుద్య లోపాల వలన కలరా వంటి అంటు వ్యాధులు రాకుండా నగరంలో ఎప్పటికప్పుడు గార్బేజ్ కలెక్షన్, డ్రైన్స్ క్లీనింగ్, పత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నగరంలోని అన్ని డివిజన్లలో నిర్వహిస్తున్నామని, రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని క్లీన్ గుంటూరు గ్రీన్ గుంటూరు గా తీర్చి దిద్దటానికి కృషి చేస్తున్నామని, దీనికి నగర ప్రజలు మరియు ప్రజా ప్రతినిధుల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఈ సంవత్సరం కూడా స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరానికి మంచి ర్యాంకు వచ్చేలా చేసి, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు తీసుకుంటామని తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ స్వచ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరం నుండి ప్రతి నెల 3వ శనివారం నిర్వహిస్తు న్నారని, దీని ముఖ్య ఉద్దేశ్యం రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్ మార్చాలనే సంకల్పంతో చేస్తున్నారన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ఈ నెల థీం జీరో గ్యాప్ శానిటేషన్ అనే అంశం పై నిర్వహిస్తున్నామని, పారిశుధ్య కార్యక్రమాలు ఎన్ని చేసిన ఎక్కడో ఒక చోట గ్యాప్ ఉంటుందని ఇటువంటి గ్యాప్ లను గుర్తించి, అటువంటి ప్రాంతాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గుంటూరు నగరంలో ఇప్పటికే డోర్ టు డోర్ చెత్త సేకరణ నూరు శాతం జరుగుతుందని, ఈ కార్యక్రమం ద్వారా నగరంలోని అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ లు, డ్రైన్ క్లీనింగ్ వంటి కార్యక్రమాలు చేయుటయే కాక, తడి పొడి చెత్తల విభజన పై, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రత పై కూడా ప్రజలకు అవగాహన కూడా కల్గిస్తున్నామని తెలియచేశారు. ఇటువంటి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, కావున ప్రజలు కూడా ఈ స్వచ్ఛ కార్యక్రమాలలో పాల్గొనాలని తెలియచేశారు. సదరు కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, ఎస్ఈ జి. వెంకటేశ్వర రావు, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సి.హెచ్ శ్రీనివాసరావు, టి. వెంకట కృష్ణయ్య, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, పోతురాజు సమత, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత మనందరి బాధ్యత - పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల

- స్వచ్ఛ్ ఆంధ్రకు సహకరించండి
-శాసనసభ్యులు తండా లక్ష్మీనారాయణ
- స్వచ్ఛతపై ప్రజల చేత ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్, శాసనసభ్యులు అధికారులు



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** స్వచ్ఛత మనందరి బాధ్యతని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేందుకు అందరూ సహకరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అన్నారు. శనివారం శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణతో కలిసి తాలూకా సెంటర్లో "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో పారిశుద్ధాన్ని మెరుగుపరచుకొని సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ చెత్త ద్వారా కూడా సంపదను సృష్టించవచ్చనే అవగాహన కల్పించడానికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నారన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛత లక్ష్యాలను సాధించగలమని పిలుపునిచ్చారు. పట్టణంలో మానవ హారంగా పారిశుద్ధ్య కార్మికులు ,



మహిళలు చేయి చేయి కలిపి ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రత మన ఇంటి నుంచే ప్రారంభమై వీధి, సమాజం, గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్రం గుండా దేశం వరకూ విస్తరించాల్సిన ఉద్యమమని పేర్కొంటూ, పరిశుభ్రత ఉంటే సమాజం ఆరోగ్యకరంగా ఉంటుంది ఆరోగ్యకర సమాజమే అభివృద్ధికి బాట అవుతుందని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా అన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి తాలూకా సెంటర్ వరకు బారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ లో పర్యావరణం పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధిద్దాం, జనపనార, క్లాత్ బ్యాగ్ లను ఉపయోగిద్దాం, ప్లాస్టిక్ నిషేధిద్దాం అంటూ నినాదాలు చేశారు. అనంతరం కన్నా ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న ఆల్కలీన్ వాటర్ ప్లాంట్ ను సందర్శించారు. ప్లాంట్ నిర్వహణ, ప్రభుత్వ పాఠశాలలు, వైద్యశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా ఖరీదైన మంచి నీటి సౌకర్యం కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బట్రాజు కార్పొరేషన్ చైర్మన్ సరికొండ వెంకటేశ్వర రాజు,పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు దరువూరి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ అధికారులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

# బాలికల విద్య, ఆరోగ్యం, ఎదుగుదల పట్ల అవగాహన కల్గిఉండాలి

-డిబిసి అంగన్వాడీ కేంద్రం లో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం.



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లోని దుర్గా భవానీ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో శనివారం జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని అంగన్వాడీ టీచర్ సుధారాణి బాలికలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. బాలికల సమానత్వం, ఆరోగ్యం, విద్య, సమాజం లో ఎదుగుదల అంశాలపై దృష్టి సారించి అన్ని అంశాల్లో బాలికలు ఉన్నారు ఎదిగేవిధంగా వారిని ప్రోత్సహించడమే జాతీయ బాలిక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని తల్లిదండ్రులకు వివరించారు. బాలికలను ముఖ్యం గా విద్య,, ఆరోగ్యం, వ్యక్తి గత పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించే విధంగా వారికి అర్ధమయ్యేలా చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో బాలిక తల్లులు మరియమ్మ,రమణ, చిలకమ్మ, కాలనీ పెద్దలు,అయా యలమందమ్మ లు పాల్గొన్నారు.